# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

సోమవారం, సెప్టెంబరు 11, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## మొన్న కాళోజీ జయంతి.. నిన్న కుమారుడి మృతి

### సాహితీవేత్త రవికుమార్ మరణం



**కాశీబుగ్గ/పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 10:** ప్రజాకవి కాళోజీ నారాయణరావు కుమారుడు రవికుమార్ (70) అనారోగ్యంతో కన్నుమూశారు. శనివారం కాళోజీ జయంతి నిర్వహించగా ఆదివారం ఆయన కుమారుడు మరణించారు. వరంగల్‌లోని ప్రతిమ క్యాన్సర్ దవాఖానలో కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్న రవికుమార్ ఆదివారం మృతి చెందారు. ఈయన ఆంధ్రాబ్యాంక్ రిటైర్డు ఉద్యోగి. సాహితీవేత్తగా కొనసాగారు. ఆయనకు భార్య వాణి, కుమారుడు ఉన్నారు. భౌతికకాయాన్ని హనుమకొండలోని నక్కలగుట్టలోని ఆయన నివాసానికి తరలించారు. సోమవారం అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబసభ్యులు తెలిపారు.

# చంద్రబాబుకు రిమాండ్

## ఖైదీ నంబర్ 7691

### రాజమండ్రి జైలు స్నేహా బ్లాక్‌లో చంద్రబాబు



## 14 రోజుల పాటు రిమాండ్ విధించిన ఏసీబీ కోర్టు

- రాజమండ్రి జైలుకు తరలించాలని ఆదేశం
- ప్రత్యేక గదిలో ఉంచాలని, భద్రత కల్పించాలని ఆదేశం
- ఇంటి భోజనం, మందులు తెప్పించుకునేందుకు అనుమతి
- అంతకు ముందు సుదీర్ఘంగా కొనసాగిన ఇరుపక్షాల వాదనలు
- బాబు జైలు కెళ్లకుండా తప్పించుకునేందుకు ఎత్తుగడలు
- హౌస్ అరెస్ట్‌లో ఉండేలా ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్
- అభ్యంతరం తెలిపిన సీఐడీ న్యాయవాదులు
- వారెంట్ సిద్ధం కావడంతో జైలుకు తరలించిన పోలీసులు
- దోపిడీయే చంద్రబాబు విజన్, మిషన్ అని నివేదించిన అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి
- ప్రజాధనాన్ని లూటీ చేయడంలో బాబు తన 'స్కిల్' చూపారు
- షెల్ కంపెనీలు సృష్టించి కోట్ల రూపాయలు దారి మళ్లించారు
- స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం తీవ్రమైన నేరం.. కాబట్టి రిమాండ్ విధించాల్సిందేనని వాదన
- రాజకీయ కక్షతోనే అరెస్ట్ చేశారన్న బాబు తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా
- 409తో సహా ఏ సెక్షన్లు వర్తించవని కోర్టును ఒప్పించేందుకు విఫలయత్నం







అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ఆదివారం సాయంత్రం 14 రోజులపాటు రిమాండ్ విధించింది. ఈ మేరకు న్యాయమూర్తి బి.సత్య వెంకట హిమబిందు ఉత్తర్వులు జారీ చేశారు. చంద్రబాబును రాజమండ్రి జైలుకు తరలించాలని పోలీసులను ఆదేశించారు. అక్కడ ఆయనను ప్రత్యేక గదిలో ఉంచాలని స్పష్టం చేశారు.

-2లో

## కాంగ్రెస్‌వి దొంగ డిక్లరేషన్లు

### వాటిని ప్రజలు నమ్మబోరు: మంత్రి హరీశ్‌రావు

### వచ్చే ఎన్నికల్లో గెలిచేది బీఆర్ఎస్ పార్టీనేనని వ్యాఖ్య

**సిద్దిపేట జోన్:** కాంగ్రెస్ నేతలు దొంగ డిక్లరేషన్లు ప్రకటిస్తున్నా రని, వా టిని ప్రజలెవరూ నమ్మబోరని మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీయే గెలుస్తుందని పేర్కొన్నారు. ఆదివారం సిద్దిపేటలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు, మంత్రి శ్రీనివాస్ యాదవ్‌లతో కలిసి కేటీఆర్ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నా రు. స్థానిక చెరువులో చేప పిల్లలను వదిలారు. గంగపుత్రులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు.



"కాంగ్రెస్ నేతలు ఏఐసీసీ పేరిట మీటింగులు పెట్టి దొంగ డిక్లరేషన్లు పెడతారు. దొంగ డిక్లరేషన్ చేసే కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మబోరు. వచ్చే ఎన్నికల్లో గెలిచేది బీఆర్ఎస్

- మిగతా 2వ పేజీలో

## సెప్టెంబర్ 17 సంబురాలు ఘనంగా చేయండి: కేటీఆర్

### విచ్ఛిన్నకర శక్తుల కుటిలయత్నాలను తిప్పికొట్టాలని పిలుపు

హైదరాబాద్: ఈనెల 17వ తేదీన జాతీయ సమైక్యతా దినోత్సవ సంబురాలను ఘనంగా చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కె.తారకరామారావు పిలుపునిచ్చారు. జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని బీఆర్ఎస్ ఘనంగా నిర్వహి స్తోందని, రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడ ఉత్సవాల్లో పాల్గొనాలని ఆదివారం ఒక ప్రకటనలో ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రం



భారత సమాఖ్యలో విలీనమైన ఈ రోజున హైదరాబాద్ నగరంలో ని ర్వహించే వేడుకల్లో సీఎం కేసీఆర్ స్వయంగా

- మిగతా 2వ పేజీలో

## 35 వేల బూత్‌ల నుంచి

# జన సమీకరణ!

- విజయభేరి విజయవంతంపై కాంగ్రెస్ దృష్టి
- డీసీసీ అధ్యక్షులతో జూమ్ ద్వారా సమావేశమైన నేతలు
- నేటి నుంచి మండల స్థాయిలో సమావేశాలు
- 12, 13, 14 తేదీల్లో పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమీక్షలు

**హైదరాబాద్:** పార్టీ అతిరథ మహారథులు హాజరు కావడంతో పాటు రానున్న ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చే ఐదు గ్యారంటీ కార్డు స్కీంలను ప్రకటించే 'విజయభేరి'పై కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించింది. ఈ సభను విజయవంతం చేయడం ద్వారా ఉత్సాహంగా ఎన్నికల శంఖారావాన్ని పూరించాలని భావిస్తోంది. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున జనసమీకరణకు, తుక్కుగూడకు సమీపంలో ఉన్న మహబూబ్‌నగర్, నల్లగొండ ఉమ్మడి జిల్లాల్లోని నియోజకవర్గాల ప్రజలను కూడా పెద్ద సంఖ్యలో తరలించేందుకు పార్టీ నేతలు ప్రణాళికలు



రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులతో టీపీసీసీ ముఖ్య నేతలు జూమ్ సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 11 నుంచి మండల స్థాయి సమావేశాలు ఏర్పాటు చేయాలని, 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో

- మిగతా 2వ పేజీలో

# బీజేపీకి 6,003 దరఖాస్తులు

- దరఖాస్తు ప్రక్రియకు కిషన్‌రెడ్డి, బండి సహా పలువురు ముఖ్య నేతలు దూరం!
- 90 వరకు అసెంబ్లీ స్థానాల్లోనే అభ్యర్థుల ఎంపికకు వడపోత?

**హైదరాబాద్:** అసెంబ్లీ టికెట్ల కోసం బీజేపీ ఆశావహుల నుంచి మొత్తం 6,003 దరఖాస్తులు అందాయి. ఇందుకు చివరి రోజైన ఆదివారం నాడే ఏకంగా 2,780 మంది దరఖాస్తు చేసుకున్నారు. దీంతో

- మిగతా 2వ పేజీలో





## బీఆర్ఎస్ అసమ్మతి నేత విందు భేటీకి కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్

### హాజరుకాని బీఆర్ఎస్ అసమ్మతి నేతలు

**కోదాడ:** ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌పై అసమ్మతి బావుటా ఎగు రవేసిన మార్కెట్ తాజా మాజీ చైర్ పర్సన్, బీఆర్ఎస్ నాయకురాలు బుర్రా సుధారాణి ఆదివారం కోదాడ పట్టణ పరిధిలోని తమ్మర వద్ద ఇచ్చిన విందు సమావేశానికి బీఆర్ఎస్ అసమ్మతి నేతలు హాజరు

- మిగతా 2వ పేజీలో



## కాంగ్రెస్‌తో పొత్తుకు సూత్రప్రాయ అంగీకారం

### సీపీఐ కె.నారాయణ

ఖమ్మం మయూరిసెంటర్: తెలంగా ణలో జరిగే ఎన్నికల నేపథ్యంలో జాతీయ స్థాయిలో ఒకే కూటమిలో ఉన్న కాంగ్రెస్, వామపక్షాలు కలిసి

- మిగతా 2వ పేజీలో

# ఆ 3 నియోజకవర్గాలకేనా మీరు సీఎం, మంత్రులు?

### కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌లకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ సూటి ప్రశ్న

**హైదరాబాద్:** రాష్ట్రంలో 119 అసెంబ్లీ నియోజకవర్గాలుంటే కేవలం గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట మాత్రమే అభివృద్ధి చెందాయని, కేవలం ఆ మూడు నియోజకవర్గాలకే మీరు సీఎం, మంత్రులా అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఆ మూడు నియోజకవర్గాలకే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌లు ఎక్కువ నిధులు ఇస్తున్నారని, కొడంగల్ నియోజకవర్గం ఈ రాష్ట్రంలో భాగం కాదా అని వ్యాఖ్యానించారు. కొడంగల్ నియోజకవర్గంలోని బొమ్రాస్‌పేట మండలంతో పాటు దౌల్తాబాద్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్ అనంతరం మాట్లాడుతూ, అభివృద్ధి చేస్తామని చెప్పి కొడంగల్ ప్రజల ఓట్లు వేయించుకున్న బీఆర్ఎస్ నేతలు ఐదేళ్లలో ఆ నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే కొడంగల్ అభివృద్ధి జరిగిందని, మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈనెల 17న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే విజయభేరి బహిరంగసభకు పెద్దఎత్తున ప్రజలు హాజరు కావాలని రేవంత్ పిలుపునిచ్చారు.

## బీసీబంధు కోసం దుబ్బాకలో బీజేపీ ఆందోళన

### ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆధ్వర్యంలో రాస్తారోకో, అరెస్టు

**దుబ్బాక టౌన్:** బీసీబంధు పథ కాన్ని (ఆర్థిక సాయం) అర్హులందరికీ ఇవ్వాలని.. కేవలం బీఆ ర్ఎస్ కార్యకర్తలకు ఇవ్వడం దారుణమంటూ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు ఆదివారం దు బ్బాక మండలం హబ్షీపూర్ చౌ రస్తాలో భారీ ధర్నా, రాస్తారో కో చేపట్టారు. ఉదయం 11 గంటలకు సిద్దిపేట-మెదక్ ప్రధాన రహదారిపై హబ్షీపూర్ చౌరస్తాలో వందలాది మంది బీజేపీ శ్రేణులతో కలసి రఘునందన్‌రావు బైఠాయించారు. సుమారు 3 గంటలకు పైగా రోడ్డుపై ఆందోళన చేపట్టారు. వర్షం పడుతున్నా లెక్కచేయకుండా రోడ్డుపైనే వంటావార్పుతో నిరసనకు దిగారు. బీజేపీ ఆందోళనతో రహదారికి ఇరువైపులా ట్రాఫిక్ స్తంభించింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రఘునందన్‌రావును అరెస్టు చేసి భూంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘునందన్‌రావు పోలీసులపై మండిపడ్డారు. తాను శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే ఎందుకు అరెస్టు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దొరా..ఇదేనా రైతు రాజ్యం: షర్మిల



**హైదరాబాద్:** రాష్ట్రంలో కేసీఆర్ పాలన ఎట్లున్నదో సొసైటీల ముందట ఎరువుల కోసం నిలుసున్న రైతన్నలను చూస్తే అర్థమవుతుందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. ఇదేనా దొరా.. మీరు చెబుతున్న రైతు రాజ్యమని.. ఆమె ఆదివారం ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. ఎరువుల కోసం పడిగాపులు కాయడమేనా రైతు సంక్షేమం? అని నిలదీశారు. పంట పండించేందుకు సాయం లేదు.. పండిన పంట కొనేందుకు దిక్కులేదని మండిపడ్డారు. 26 లక్షల టన్నుల ఎరువులు ఉచితమని, 55 లక్షల రైతు కుటుంబాలకు ప్రయోజనకరమని ఊదరగొట్టారని ఎద్దేవా చేశారు. కానీ ఇచ్చిన హామీ నెరవేర్చాలన్న చిత్తశుద్ధి కేసీ ఆర్‌కు లేదన్నారు. ఉచితం మాట అటుంచితే ఎరువులు కొందామన్నా దొరకని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఈ ఖరీఫ్ కైనా ఉచిత ఎరువులు ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని షర్మిల కోరారు.

## రేపు బీజేపీలో చేరుతున్న చీకోటి ప్రవీణ్

**సైదాబాద్:** ధర్మ రక్షణ సంస్థ ఫౌండర్ చైర్మన్ చీకోటి ప్రవీణ్ రాజకీయ అరంగేట్రం చేయనున్నారు. ఈనెల 12న ఆయన బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. క్యాసినో నిర్వాహకుడిగా చిరపరిచితుడైన ఆయనపైన ఈడీ దాడులు చేసిన సంగతి విదితమే. ఆ తరువాత ఆయన ధర్మరక్షణ సాధకుడిగా మారి పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ధర్మ రక్షణ సంస్థ తరఫున పలు సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. ఆయనను సన్నిహితులు రాజకీయాల్లోకి రావాలని చాలా రోజులుగా కోరుతున్నారు. రాజకీయాల పట్ల ఆసక్తిగా ఉందని ఆయన సైతం పలు సందర్భాల్లో వెల్లడించారు. గత నెలలోనే ఆయన ఢిల్లీకి వెళ్లి పలువురు బీజేపీ అగ్రనాయకులను సైతం కలిసారు. అప్పుడే ఆయన బీజేపీలో చేరటం ఖాయమని అందరూ భావించారు. చివరికి ఆయన ఈ నెల 12న బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తరుణ్‌చుగ్, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఇతర అగ్ర నాయకుల సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు స్పష్టం చేశారు. మంగళవారం ఐఎస్ సదన్ డివిజన్ వినయ్‌నగర్ కాలనీలోని ఆయన ఇంటి నుంచి భారీ ర్యాలీతో పార్టీ కార్యాలయానికి తరలి వెళ్లనున్నారు.

## కల్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో..

### బీసీ సింహ గర్జనకు పెద్ద ఎత్తున తరలి వెళ్లిన నర్సాపూర్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు.




**మెదక్ జిల్లా సెప్టెంబర్ 10 నర్సాపూర్ వాయిస్ టుడే ప్రతినిధి:** నర్సాపూర్ నియోజకవర్గం నుండి ఉమ్మడి మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు రాష్ట్ర నాయకులు కల్లూరి హరికృష్ణ ఎల్బీనగర్ సరూర్నగర్ స్టేడియం నందు జరిగే బీసీల సింహగర్జనకు సుమారు 1000 మంది వివిధ కుల సంఘాల బీసీ నాయకులు ప్రజాప్రతినితో కలిసి వాహనాలతో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కల్లూరి హరికృష్ణ మీడియాతో మాట్లాడుతూ “”హలో బిసి చలో సరూర్ నగర్ గ్రౌండ్”” అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు 60 సీట్లు బీసీలకు ఇవ్వాల్సిందే “మేమెంతో మాకంత “ “కులానికో సీటు బీసీలకే ఓటు”” ఓటు మనదే సీటు మనదే”” ఇదే మా విధానం”” బీసీల నినాదం”” “”సామాజిక న్యాయం.....సబ్బండ కులాలకు రాజ్యాధికారం దక్కాలని.... ఆదివారం నాడు జరిగే “”బీసీల సింహ గర్జనకు హాజరయ్యామని బీసీ సింహ గర్జనకు వచ్చిన ప్రజాప్రతినిధులందరికీ, బిసి నాయకులందరికి స్వాగతం సుస్వాగతం తెలిపారు. బిసి ఐక్యత కోసం పాటుపడుతున్న బండారి గంగాధర్ , సర్పంచ్ యాదగిరి, రవికుమార్, శ్రీనివాస్ , క్రుష్ణ , నాయిని బ్రహ్మ సంఘం, రజక సంఘం , ముదిరాజ్ సంఘం వివిధ కుల సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు . నర్సాపూర్ నియోజకవర్గంలో బీసీ కుల సంఘాల నాయకులు అందరూ బీసీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి ఆలోచనలతో ఉన్నారని, బీసీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. చట్ట సభలో బీసీల రాజాధికారం వచ్చినప్పుడే బీసీలు ఆర్థిక అభివృద్ధిలో ముందంజలో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి బీసీ నాయకులు నర్సాపూర్ నియోజకవర్గ ఎంపీటీసీలు సర్పంచులు ఉప సర్పంచ్లు ,కుల సంఘాల నాయకులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు రిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

జైలులో తగిన భద్రతను కూడా కల్పించాలని ఆదేశించారు. ఇంటి నుంచి భోజనం, మెడిసిన్స్ తెప్పించుకునేందుకు అనుమతించారు. న్యాయమూర్తి ఉత్తర్వులు వెలువరించిన తర్వాత వారెంట్ కాపీ సిద్ధం చేసేందుకు కొంత సమయం పట్టడంతో చంద్రబాబు తన న్యాయవాదులతో కలిసి కోర్టు ప్రాంగణంలో ఉన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్యాలయంలో కూర్చొన్నారు. ఈ లోపు జైలుకెళ్లకుండా తప్పించుకునేందుకు చంద్రబాబు, ఆయన న్యాయవాద బృందం ఎత్తులు వేసింది. ఇంటి నుంచి భోజనం, మెడిసిన్స్ తెప్పించుకునేందుకు ఓ పిటిషన్, జైలుకు కాకుండా ఇంటి వద్దనే హౌస్ అరెస్ట్ చేసేలా ఆదేశాలు ఇవ్వాలంటూ మరో పిటిషన్ దాఖలు చేశారు. హౌస్‌మోషన్ రూపంలో ఈ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై న్యాయమూర్తి విచారణ జరిపారు. ఇంటి నుంచి భోజనం, మెడిసిన్స్ తెప్పించుకునేందుకు సీఐడీ న్యాయవాదులు ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు. అయితే హౌస్ అరెస్ట్ విషయంలో మాత్రం తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఓసారి నిందితునికి రిమాండ్ విధించిన తర్వాత ఆ ఉత్తర్వులను మార్చడానికి వీల్లేదని స్పష్టం చేశారు. అసాధారణ, అరుదైన పరిస్థితుల్లో మాత్రమే హౌస్ అరెస్ట్ ఉత్తర్వులు ఇవ్వడానికి ఆస్కారం ఉందని తెలిపారు. ప్రస్తుతం అలాంటి అసాధారణ, అరుదైన పరిస్థితులు ఏవీ లేవన్నారు. ఈ పిటిషన్ విషయంలో అధికారులతో సంప్రదించి అన్ని వివరాలు తెలుసుకోవాల్సి ఉందని, అందుకు తమకు ఓ రోజు గడువు కావాలని న్యాయమూర్తిని కోరారు. హౌస్ అరెస్ట్ ఉత్తర్వుల కోసం చంద్రబాబు తరఫు న్యాయవాదులు గట్టిగా పట్టుబట్టారు. అయితే న్యాయమూర్తి ఈ పిటిషన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇదే సమయంలో రిమాండ్‌కు సంబంధించిన వారెంట్ కాపీ సిద్ధం కావడంతో పోలీసులు ఆ కాపీని చంద్రబాబుకు చూపారు. తాము దాఖలు చేసిన హౌస్ అరెస్ట్ పిటిషన్ పెండింగ్‌లో ఉందని, అందువల్ల జైలుకు తరలించలేరని కొందరు టీడీపీ న్యాయవాదులు పోలీసులతో ఒకింత వాగ్వాదానికి దిగారు. అయితే పోలీసులు మాత్రం కోర్టు వారెంట్ జారీ చేసిన నేపథ్యంలో జైలుకు తరలించి తీరాల్సిందేనని చంద్రబాబుకు స్పష్టం చేశారు. అనంతరం ఆయన్ను విజయవాడ కోర్టులోని మూడో అంతస్తు నుంచి లిఫ్ట్‌లో కిందకు తీసుకొచ్చి వాహనాల్లో రాజమండ్రి జైలుకు తీసుకెళ్లారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన ఇరు పక్షాల వాదనల వివరాలు ఇలా ఉన్నాయి.

### తనకేం సంబంధం లేదన్న బాబు

అంతకు ముందు స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో కీలక నిందితునిగా ఉన్న చంద్రబాబును సీఐడీ అధికారులు శనివారం ఉదయం ఆరు గంటలకు నంద్యాలలో అరెస్ట్



చేసిన విషయం తెలిసిందే. ఆదివారం ఉదయం 5.40 గంటలకు సీఐడీ అధికారులు ఆయన్ను ఏసీబీ కోర్టు ముందు హాజరుపరిచారు. ఈ సందర్భంగా పోలీసులు ఏసీబీ కోర్టు చుట్టు పక్కల గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. న్యాయవాదులను మినహా మిగిలిన వారెవ్వరినీ కోర్టు ప్రాంగణంలోకి అనుమతించలేదు. 6.40 గంటలకు చంద్రబాబు కోర్టు హాలులోకి వచ్చి కూర్చున్నారు. 8 గంటలకు విచారణ మొదలైంది. ఈ సందర్భంగా చంద్రబాబును న్యాయమూర్తి కొన్ని ప్రశ్నలు అడిగారు. వాటికి చంద్రబాబు సమాధానం ఇస్తూ, ప్రభుత్వం అరాచకంగా వ్యవహరిస్తోందని.. చట్టం, నిబంధనలు ఏమీ పట్టించుకోకుండా ఇష్టారీతిన అరెస్టులు చేస్తోందని వివరించారు. తనను ఎప్పుడు అరెస్ట్ చేశారు.. అధికారులు తన పట్ల ఎలా వ్యవహరించారు.. తదితర వివరాలను కోర్టుకు వివరించారు. అర్ధరాత్రి 11 గంటల సమయంలో తనను నిర్బంధంలోకి తీసుకుని, ఉదయం 6 గంటలకు అరెస్ట్ చూపారని తెలిపారు. రెండేళ్ల తర్వాత స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో పోలీసులు తనను 37వ నిందితునిగా చూపి అరెస్ట్ చేశారని చెప్పారు. ఈ స్కామ్‌తో తనకు ఏ మాత్రం సంబంధం లేదన్నారు.

### దోచేసిన మొత్తమంతా ప్రజల డబ్బే..

సీఐడీ తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, చంద్రబాబును శనివారం ఉదయం 6 గంటలకే అరెస్ట్ చేశామని కోర్టుకు నివేదించారు. దీనిని ధ్రువీకరిస్తూ చంద్రబాబు సంతకం కూడా చేశారని తెలిపారు. అరెస్ట్ సమయంలో చంద్రబాబు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదన్నారు. ఆయన్ను 24 గంటల ముందే కోర్టు ముందు హాజరు పరిచామన్నారు. ఇది కూడా పాపమేనా? అని ప్రశ్నించారు. చట్ట ప్రకారం కోర్టు ముందు హాజరు పరిచినా ఎందుకు గగ్గోలు పెడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు రూ.371 కోట్లను దోచేశారని ఆయన కోర్టుకు నివేదించారు. షెల్ కంపెనీలను సృష్టించి పెద్ద మొత్తాలను దారి మళ్లించారని వివరించారు. ఈ మొత్తం అంతా పన్నుల రూపంలో ప్రజలు చెల్లించిన డబ్బు అని తెలిపారు.

### కొనసాగిన సుదీర్ఘ వాదనలు

ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు వాదనలు కొనసాగాయి. ఈ మధ్యలో న్యాయమూర్తి రెండుసార్లు విరామం ఇచ్చారు. భోజన విరామం తర్వాత ఓ గంటపాటు వాదనలు కొనసాగాయి. అనంతరం న్యాయమూర్తి ఉత్తర్వులను రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించారు. సాయంత్రం 6.30 గంటల సమయంలో తన ఉత్తర్వులను వెలువరించారు. చంద్రబాబుకు 14 రోజుల రిమాండ్ విధిస్తున్నట్లు న్యాయమూర్తి ఓపెన్ కోర్టులో ఉత్తర్వులు చదివి వినిపించారు. దీంతో కోర్టు హాలులో ఉన్న చంద్రబాబుతో సహా టీడీపీ న్యాయవాదులంతా ఒక్కసారిగా షాక్ తిన్నారు. కోర్టు హాలులో ఉన్న నారా లోకేష్ ముఖకవళికలు మారిపోయాయి. అనంతరం పోలీసులు చంద్రబాబును కోర్టు హాలులో నుంచి కోర్టు ప్రాంగణంలో ఉన్న పీపీ కార్యాలయంలో కూర్చోబెట్టారు. జైలుకెళ్లడం ఖాయం కావడంతో చంద్రబాబు, ఆయన న్యాయవాద బందం అప్రమత్తమై అప్పటికప్పుడు కొత్త ఎత్తులు వేసినా ఫలించలేదు.

### శనివారం మధ్యాహ్నం నుంచే హడావుడి

చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో విజయవాడలోని ఏసీబీ కోర్టులో శనివారం మధ్యాహ్నం నుంచే ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. చంద్రబాబును నంద్యాల నుంచి తీసుకుని సీఐడీ పోలీసులు విజయవాడకు బయలుదేరడంతో మధ్యాహ్నం 1 గంటకే టీడీపీ న్యాయవాదులు ఏసీబీ కోర్టుకు చేరుకున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు సిద్దార్థ లూథ్రా వచ్చారు. ఆయనతో పాటు చంద్రబాబు న్యాయవాద బృందం అంతా కూడా వాదనలకు సర్వం సిద్ధం చేసుకుంది. చంద్రబాబును కోర్టు ముందు హాజరు పరిచేందుకు ఎదురు చూస్తూ కోర్టులోనే కూర్చొన్నారు. రాత్రి 8 గంటల వరకు వేచి చూసిన బాబు న్యాయవాద బృందం, ఎంతకూ కోర్టు ముందు హాజరు పరచకపోవడంతో హౌస్ మోషన్ రూపంలో ఓ పిటిషన్‌ను దాఖలు చేసింది. చంద్రబాబును తక్షణమే కోర్టు ముందు హాజరు పరిచేలా ఆదేశాలు ఇవ్వడంతో పాటు తన విచారణకు సంబంధించిన వివరాలను మీడియాకు లీక్ చేయకుండా, తనను అరెస్ట్ చేసిన పోలీసుల కాల్ డేటాను భద్రపరిచేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌ను తీసుకుని టీడీపీ న్యాయవాదులంతా న్యాయమూర్తి ఇంటి వద్దకు చేరుకున్నారు. అయితే ఈ పిటిషన్‌ను విచారించే పరిస్థితి లేకపోవడంతో వారు వెనుదిరిగారు. రాత్రి కావడంతో సిద్దార్థ లూథ్రా తదితరులు హోటల్‌కు వెళ్లిపోయారు. మిగిలిన న్యాయవాదులు కోర్టు ప్రాంగణంలోనే తమ తమ కార్లలో నిద్రపోయారు.

## బీజేపీకి 6,003 దరఖాస్తులు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ కార్యాలయం కోలాహలంగా మారింది. కాగా ఈ నెల 4 నుంచి శనివారం వరకు 3,223 దరఖాస్తులు అందడంతో మొత్తం దరఖాస్తుల సంఖ్య 6,003కు చేరుకుంది. అయితే రాష్ట్ర పార్టీకి చెందిన ముఖ్యనేతలు జి.కిషన్‌రెడ్డి, డా.కె.లక్ష్మణ్. డీకే అరుణ, బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, సోయం బాపూరావు, ఆయా నియోజకవర్గాల్లో పట్టు ఉన్న పలువురు నాయకులు దరఖాస్తు చేసుకోకపోవడం గమనార్హం. కాగా పార్టీలో, రాజకీయంగా అత్యంత సీనియర్లుగా ఉంటూ, ఆయా స్థానాల్లో తిరుగులేని నాయకులుగా ఉన్న తమను కూడా అందరిలాగే పోటీకి దరఖాస్తు చేసుకోవాలని సూచించడంపై కొందరు ముఖ్యనేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తనకు కేంద్ర కేబినెట్ బెర్త్ దాదాపుగా ఖరారు అయినట్టేనని, అందువల్ల తాను ఎంపీగానే పోటీ చేస్తానని, పార్టీ ఆదేశిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని పార్టీ ప్రధానకార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పార్టీ నాయకులు చెప్పినట్టు తెలుస్తోంది. తాను ప్రస్తుతం నిజామాబాద్ ఎంపీగా ఉన్నానని, పార్టీ ఆదేశిస్తే అసెంబ్లీకి పోటీ చేస్తానని ధర్మపురి అర్వింద్ స్పష్టం చేసినట్టు సమాచారం. ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నట్టుగా చెబుతున్నారు.

### 25-30 మందితో తొలి జాబితా ఇప్పటికే రెడీ?

ఇటీవల జరిగిన రాష్ట్ర కోర్ కమిటీ భేటీలో 25-30 నియోజకవర్గాలకు ముఖ్య నేతల పేర్లతో కూడిన తొలి అభ్యర్థుల జాబితాను ఖరారు చేసినట్లు రాష్ట్ర పార్టీ కార్యాలయ వ్యవహారాలు చూసే ఓ ముఖ్య నాయకుడు ‘సాక్షి’కి తెలిపారు. అందువల్లే కీలక నేతలు దరఖాస్తు చేసుకోలేదని, మిగిలిన 90 వరకు అసెంబ్లీ స్థానాల్లోనే అభ్యర్థుల ఎంపికకు వడబోత చేపట్టాల్సి ఉంటుందని పార్టీవర్గాల సమాచారం. అదే సమయంలో రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్, ఇతర పార్టీలలో మారుతున్న రాజకీయ పరిణామాలకు అనుగుణంగా బలమైన నేతలు బీజేపీలోకి వచ్చే అవకాశమున్నందున కొన్ని స్థానాలు రిజర్వ్‌లో పెట్టాల్సి ఉంటుందని కూడా అంటున్నారు.

### బండారు దత్తాత్రేయ కుమార్తె దరఖాస్తు

విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ముషీరాబాద్ నుంచి హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి, ఖైరతాబాద్ నుంచి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, శేరిలింగంపల్లికి మాజీ ఎమ్మెల్యే కుమారుడు రవికుమార్‌యాదవ్, ఎల్బీనగర్ సీటుకు డా. జి.మనోహర్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ కోసం డా.ఎస్.మల్లారెడ్డి, కొత్తగూడెం స్థానానికి కేవీ రంగాకిరణ్ దరఖాస్తు చేసుకున్నారు. సినీనటి జీవితా రాజశేఖర్ 5 సీట్లకు (జూబ్లీహిల్స్, సికింద్రాబాద్, కూకట్‌పల్లి, సనత్‌నగర్, శేరిలింగంపల్లి) దరఖాస్తు చేసినట్లు తెలిసింది. హుజూరాబాద్ నుంచి పార్టీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్, గజ్వేల్ నుంచి ఈటల సతీమణి జమున తమ ప్రతినిధుల ద్వారా దరఖాస్తులు పంపించినట్లు చెబుతున్నారు.

## 35 వేల బూత్‌ల నుంచి జన సమీకరణ!

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న 35 వేల బూత్‌ల నుంచి సభకు కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చేలా చూడాలని సూచించారు. సోమవారం పార్లమెంటు పరిశీలకులు, టీపీసీసీ ఉపా్య ధ్యక్షు లతో సమీక్ష నిర్వహించాలని, ఆ తర్వాత 12, 13, 14 తేదీల్లో పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించి జనసమీకరణ కసరత్తును పకడ్బందీగా పూర్తి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

### సమన్వయం చేసుకోండి: రేవంత్



విజయభేరి సభ విజయవంతం చేసే కార్యక్రమాన్ని పార్టీ నేతలతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సమన్వయం చేసుకోవాలని రేవంత్‌రెడ్డి సూచించారు. ఈనెల 17న సోనియాగాంధీ ఐదు గ్యారంటీ కార్డు స్కీంలను ప్రకటిస్తారని, సభ ముగిసిన వెంటనే కాంగ్రెస్ నేతలు నియోజకవర్గాలకు వెళ్లి ఇంటింటికీ ఈ గ్యారంటీ కార్డులను అందజేయాలని కోరారు. ఈనెల 18న ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంటింటికీ వెళ్లి ఈ స్కీంల గురించి ప్రజలకు వివరించాలని చెప్పారు.

## బీఆర్ఎస్ అసమ్మతి నేత విందు భేటీకి కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్

(మొదటి పేజీ తరువాయి)

కాలేదు. అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హాజరుకావడం పట్టణంలో చర్చనీయాంశమైంది. రెండు రోజులుగా చైర్‌పర్సన్‌తో అసమ్మతి నేతలైన శశిధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందర్‌రావుతో జరుపుతున్న చర్చలు ఒక కొలిక్కిరాకపోవడంతో వారు సమావేశానికి దూరంగా ఉన్నట్లు తెలిసింది. తాము పార్టీలకు అతీతంగా విందు సమావేశానికి అందరినీ పిలిచామని, దానిలో భాగంగానే బీఆర్ఎస్ నాయకులతో పాటు, ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి హాజరయ్యారని సుధారాణి తెలిపారు.

## కాంగ్రెస్‌వి దొంగ డిక్లరేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీనే. ఇప్పటికే ప్రజలంతా కేసీఆర్‌ను మూడోసారి సీఎంగా సెల్ఫ్ డిక్లరేషన్ చేశారు..” అని హరీశ్‌రా వు పేర్కొన్నారు. హైదరాబాద్ తరహాలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నీరా కేఫ్‌లను ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు. కాగా ఒకప్పుడు తాను చూసిన సిద్దిపేట, ఇప్పుడు చూస్తున్న సిద్దిపేటకు చాలా తేడా ఉందని మంత్రి తలసాని పేర్కొన్నారు.

## సెప్టెంబర్ 17 సంబురాలు ఘనంగా చేయండి: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్వహించే సంబురాలకు మంత్రులు హాజరై జాతీయ జెండా ఎగరేస్తారని, ఈ కార్యక్రమాలను బీఆర్ఎస్ కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. సువిశాల భారతదేశంలో తెలంగాణ అంతర్భాగంగా మారి, రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్యంలోకి పరివర్తన చెందిన మహోజ్వల సందర్భం యావత్ తెలంగాణ సమాజానికి గుర్తుంటుందని, ఈ సందర్భాన్ని కూడా కొన్ని రాజకీయ పార్టీలు వక్రీకరిస్తున్నాయని విమర్శించారు. ప్రతి అంశాన్నీ మతంతో జోడించి చిచ్చుపెట్టే విచ్ఛిన్నకర శక్తుల కుట్రలను ప్రజలు గమనించి జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం!

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. ఆదివారం మధ్యాహ్నం నుంచి పలు ప్రాంతాల్లో కుండపోతతో వరదలు రహదారులను ముంచేశాయి. పలు ప్రాంతాల్లో వరద నీరు నిలిచి ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి.

**నేడు, రేపు వర్షాలు:** రాష్ట్రంలో రెండ్రోజుల పాటు (సోమ, మంగళవారాల్లో) తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మంగళవారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఒక ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశముందని తెలిపింది.

## కాంగ్రెస్‌తో పొత్తుకు సూత్రప్రాయ అంగీకారం

(మొదటి పేజీ తరువాయి)

పోటీ చేయాలని సూత్రప్రాయంగా అంగీకారానికి వచ్చాయని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ తెలిపారు. సీపీఐ శతజయంతోత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా లక్ష మంది యువకులకు శిక్షణ ఇచ్చే జాతీయ స్థాయి ఇన్‌స్ట్రక్టర్లకు ఖమ్మంలో పది రోజుల శిక్షణ శిబిరం ఏర్పాటుచేశారు. ఈ శిబిరాన్ని ఆదివారం ప్రారంభించిన నారాయణ ఆ తర్వాత విలేకరులతో మాట్లాడారు. దేశంలో విపక్షాల ‘ఇండియా’ కూటమికి సంబంధించి ప్రధాని మోదీకి ఫోబియా పట్టుకుందని ఎద్దేవా చేశారు.







# గోషామహల్లో దూసుకుపోతున్న ఆర్వీ మహేందర్

**ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజల్లోకి...**

**చురగొంటున్న అన్ని వర్గాల ప్రజలు...**

**అధిష్టానం ఆర్వీ వైపు మొగ్గు చూపుతున్నట్టు ప్రచారం..**

గోషామహల్లో ఉద్యమ కారుడు ఆర్వి మహేందర్ కుమార్ ప్రజల్లో తమదైన శైలిలో ముద్ర వేసుకుంటున్నారు. నాడు. తెలంగాణ కోసం ఉద్యమించిన పోరాడిన ఆయన నేడు కేసీఆర్. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి్ న అంతర్గతంగా దూసుకుపోతున్న ఆర్వీ తీసుకెళ్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తున్నాడు. నియోజకవర్గంలో వాడ వాడలా తిరుగుతూ ప్రజల మన్ననలు చూరగొన్నాడు. స్థానిక నాయకుల, కార్యకర్తల, ఉద్యమకారులను ఐక్య పరచుకొని ప్రజలతో మమేకమై ప్రజలతో ఉంటున్నాడు. ఈ సమాచారం అధిష్టానం దృష్టికి వెళ్లినట్లు, గోషామహల్ నుంచి ఆర్వికి ఇచ్చే యోచనలో జరుగుతున్నట్టు ఆయా ప్రాంతాల్లో వారు చర్చించుచున్నట్టు తెలుస్తుంది. గోషామహల్ నియోజక వర్గం ప్రజల్లోకి ఆర్వీ మహేందర్ కుమార్ ప్రచారంతో దూసుకుపోతున్నాడు. నాడు తెలంగాణ రాష్ట్ర సాధనయే ధ్యేయంగా పోరాడిన ఆయన గోషామహల్ గులాబీ జెండా ఎగుర వేస్తానని అన్ని వర్గాల ప్రజలను నియోజక వర్గంలోని డివిజన్ ల వారిగా స్థానిక నాయకులతో కలిసి బస్తీలలో





పర్యటి స్తున్నారు. అన్ని సామాజిక వర్గాల మద్దతు పొందుతూ, అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తున్నారు. స్థానిక రాజకీయాణం ఎవరికి వారే, ఏవంజవానిదే సరిపో తులు ఉన్నాయని పలువురు అనుకోవడం విశేషం. గోషామహల్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. గోషామహల్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ నాయకులు ఆర్వి మహేందర్ కుమార్ సీఎం కేసీఆర్ను కోరుతున్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. గత 24 ఏండ్లుగా పార్టీనే నమ్ముకుని పని పనిచేస్తున్నానని చెప్పారు. ఎలాంటి పదవులు ఆశించకుండా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశానన్నారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల మద్దతు తనకు ఉందని అన్నారు. అవకాశం ఇస్తే ప్రభంజనం సృష్టిస్తానన్నారు. తెలంగాణ ఉద్యమంలో అప్పటి ఒత్తిడి లను తట్టుకొని నిలబడ్డానన్నారు. ప్రజలు ఉద్యమ కారులు తన వెంటే ఉన్నారని చెప్పారు. అన్ని సామాజిక వర్గాల ప్రజలు, కుల సంఘాలు తనకు అధిష్టానం టికెట్ ఇస్తే గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నట్టు సీఎం కేసీఆర్. మంత్రి కేటీఆర్ ను కలిసి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరి నట్టు తెలిపారు. తనకు కారులకు ఉద్యమ న్యాయం చేసినట్టు అవుతుందని చెప్పారు. దేశంలోనే సంక్షేమ పథకాల్లో తెలం గాణ నెంబర్ వన్ అని, బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## అభివృద్ధికి ఎల్లప్పుడూ ప్రజలు అందుబాటు .. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే




జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 10( వాయిస్ టుడే ) రహమత్ నగర్ డివిజన్ హెచ్ ఎఫ్ నగర్ ఫేస్ 2 బస్తి లో పాదయాత్ర చేస్తూ 40 లక్షల రూపాయలతో మంజూరు అయినా సీ సీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో స్తానిక కార్పొరేటర్ సీ ఎన్ రెడ్డి , , బస్తి అధ్యక్షుడు గని , మన్సూర్.నజీర్ జబ్బర జాఫర్, రఫి , బషీరు, ఫయాజ్ , అర్షద్ , గాఫ్ఫార్ , మన్సూరు , శ్రీనివాస్ , నాగరాజు , అరుణ్ , రాకేశ్ , రవిశంకర్ , దనుజ , సమీనా , రాజు , జగన్ , రాధాకృష్ణ తదితరులు పాల్గోన్నారు .

## మర్యాదపూర్వకంగా డిప్యూటీ మేయర్‌ను కలిసిన స్వచ్ఛ ఆటో, రిక్షా కార్మికులు



సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర స్వచ్ ఆటో మరియు రిక్షా కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి లను తమ క్యాంపు కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి వారి పలు సమస్యల్ని డిప్యూటీ మేయర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. అందులో భాగంగా నగరంలో పనిచేస్తున్న స్వచ్ఛ ఆటో కార్మికులకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని కోరడం జరిగింది, డిప్యూటీ మేయర్ స్పందిస్తూ ఈ విషయాన్ని శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తానని మరియు సమస్య పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ రాంపల్లి సురి, కన్వీనర్ రంగస్వామి, వైస్ చైర్మన్ రాములు, పాండు,తిమ్మయ్య, మరియు తదితర కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో భారీగా చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు



కూకట్ పల్లిబీ సెప్టెంబర్ 10(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం 116 అల్లాపూర్ డివిజన్ లోని అల్లాపూర్ యూత్ ప్రెసిడెంట్ పల్లాపు వేణు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం గొట్టిముక్కల వెంగళ్ రావు నివాసంలో 100 మంది పైగా కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ సభ్యులు గొట్టిముక్కల వెంగళ్ రావు కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు.

## హిమాయత్ నగర్ డివిజన్లో బిజెపి పార్టీలోకి భారీ చేరికలు



హిమాయత్ నగర్:– సెప్టెంబర్ 10బీ (వాయిస్ టూ డే) బిజెపి హిమాయత్ నగర్ డివిజన్ ఆఫీసులో ఓ బి సి మోర్చా సిటీ జనరల్ సెక్రెటరీ కేశబోయిన శ్రీధర్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి చేతుల మీదుగా భరత్, కిరణ్, సీతారాం, కార్తీక్,ల తో పాటు మరో 100 మంది కండువాలు కప్పుకొని బిజెపి పార్టీలో చేరారు. నారాయణగూడ భూలక్ష్మి ఆలయం వద్ద నుండి డివిజన్ ఆఫీసు వరకు ర్యాలీగా వచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్, నర్సింగ ముదిరాజ్ ప్రసాద్ నగర ఉపాధ్యక్షులు జ్యోతి ప్రతినిధి సుదాకర్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తాం: డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి, సెప్టెంబర్ 10(వాయిస్ టుడే) టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, కూకట్ పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాయపాటి హరీష్ తదితరులు.

## హైదర్‌నగర్ డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి

**కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు**



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 10(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ లో నెలకొన్న పలు సమస్యలు మరియు వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలపై, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూలి ఆదిత్య నగర్ కాలనీ వాసులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను పరిగణలోకి తీసుకుని, వారి విజ్ఞప్తి మేరకు ఆదివారం కాలనీలలో పాదయాత్ర చేపట్టారు. ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, సంతులిత, సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పేర్కొన్నారు. అదేవిధంగా కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, సమిష్టి కృషితో ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అదేవిధంగా డివిజన్ లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రావు, రాంబాబు, వెంకటేశ్వర రావు, గంధం సత్య వర ప్రసాద్, కోటేశ్వర రావు, చంద్ర శేఖర్, శ్రీనివాస్, దిలీప్ కుమార్, శ్రావణ్ రెడ్డి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




## ఆనందోత్సవాల మధ్య జ్యోతి బాల మందిర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అంబర్ పేట :– సెప్టెంబర్ 10 బీ (వాయిస్ టూ డే) ఆనందోత్సవాల మధ్య జ్యోతి బాల మందిర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం శివం రోడ్డులోని ఓ హొటల్లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 1979 నుండి 2023 వరకు ఆ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులంతా ఒకచోట జతకూడారు. ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా వీరంతా తమకు విద్యాబోధన చేసిన 50 మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. 1979 నుండి ఇప్పటివరకు చదువు చెప్పిన ఉపాధ్యాయులందరినీ పిలిచి వారికి గురుపూజ చేశారు. ఒకరికొకరు వారి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పాఠశాల స్థాయిలో తాము చేసిన అల్లరి పనులు, సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. వారి క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. ఆనందోత్సవాల మధ్య గడిపారు. ఈ కార్యక్రమంలో 450 మంది పాల్గొని వారి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నిర్వాహకులు కృష్ణ కౌశిక్, నాగేందర్ రెడ్డి, వైశాలి, విజయ్ కుమార్, రత్నం, మిచల్, రాజశేఖర్, ప్రభావతి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో ప్రజా వ్యతిరేఖ పాలన నడుస్తోంది: ఆదం సంతోష్

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అదం సంతోష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం సికింద్రాబాద్ నియోజకవర్గం లోని బౌద్ధ నగర్, వారాసిగూడా, సీతాఫల్మండి, చిలకలగూడా తదితర ప్రాంతాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేపట్టారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ అధికార ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేస్తూ యాత్రను నిర్వహించారు. అనంతరం అదం సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల పోరాటాలు, ఆత్మబలిదానాలు, అమరుల త్యాగాలను చూసి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే గద్దెనెక్కిన ముఖ్యమంత్రి కేసీఆర్ జనం ఆకాంక్షాలకు విరుద్ధంగా పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 500 రూపాయాలకే సిలిండర్, పేదలకు, బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతికి తోడ్పడతాం అని అయన చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గురించి అనేక మాయమాటలు చెప్పిన డిప్యూటీ స్పీకర్ పద్మరావు ప్రజలను మోసం చేశారన్నారు.

ఈ పాదయాత్రలో మాజి కార్పొరేటర్ అదం ఉమాదేవి, పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్, జయరాజ్, మహేందర్, సతీష్, లడ్డు, మహేష్, కిరణ్, శ్రీకాంత్, హరి, జలాల్, గోపి తదితరులు పాల్గొన్నారు.



## ఓయూ జేఏసీ విద్యార్థి నాయకులు తమ తమ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని రాష్ట్ర బిజెపి కార్యాలయంలో దరఖాస్తు

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి) మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన తమకు ఎమ్మెల్యేలుగా అవకాశం ఇవ్వాలని పలువురు ఓయూ జేఏసీ విద్యార్థి నాయకులు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం రోజు దరఖాస్తు చేసుకున్నారు. డోర్నకల్ నుండి నెహ్రూ నాయక్, హుజూర్నగర్ నుండి బాలాజీ నాయక్, నారాయణపేట నుండి ఆంజనేయులు ముదిరాజ్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఓయూలో మాట్లాడుతూ ఎంతో కష్టపడి తెలంగాణ తెచ్చుకుంటే కెసిఆర్ గడిలో బందిఖాన అయిందని వారు వాపోయారు. వారి నుండి తెలంగాణ విముక్తి చేయడమే కాకుండా, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేలా తాము నడుచుకుంటామని, నియోజవర్గాలలో గెలిచి రాష్ట్ర అధినాయకత్వానికి బహుమతిగా ఇస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో

వాసు నాయక్, రాములు నాయక్, రవి నాయక్, శ్రీనివాస్ నాయక్, నవీన్ నాయక్, కాళిదాసు నాయక్, వెంకన్న నాయక్, ప్రసాద్ నాయక్, ఎల్ .నవీన్ నాయక్, ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ బీజీపీ టికెట్ కేటాయించాలని బీజేవైఎం మహంకాళి జిల్లా కల్చరల్ కన్వీనర్ సి.భరత్ ముదిరాజ్ దరఖాస్తు



సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ నుండి బీజీపీ టికెట్ కోసం బీజేవైఎం మహంకాళి జిల్లా కల్చరల్ కన్వీనర్ సి.భరత్ ముదిరాజ్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు ఆదివారం తన దరఖాస్తును బీజీపీ రాష్ట్ర కార్యాలయంలో సమర్పించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా బిజేపి లో చురుగ్గా పాల్గొంటున్నట్లు తెలిపారు. సామాజిక బాధ్యతతో ప్రజా సేవలో, యువతను చైతన్య పరిచే దిశగా పని చేయడానికి తాను టికెట్ ఆశిస్తున్నట్లు చెప్పారు. చైతన్యవంతమైన సమాజ నిర్మాణంలో యువకుల పాత్ర కీలకమని గుర్తు చేశారు. ప్రజా సేవ కోసం జీవితాన్ని అంకితం చేసిన తనను పార్టీ నాయకత్వం ఆశీర్వదించి తనకు టికెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# శ్రీ సిద్ధిబుద్ధి వినాయక విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

## పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యేలు



కూకట్ పల్లి, సెప్టెంబర్ 10(వాయిస్ టుడే) కెపిహెచ్బి డివిజన్ 9వ ఫేస్ లో శ్రీ సిద్ధిబుద్ధి వినాయక విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 3 వ రోజు ఆదివారం ఉదయం నిత్య పూజలు ధ్వజస్తంభ ప్రతిష్ఠన మరియు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీతో పాటు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు దంపతులు.. మరియు కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూర్ణాహుతి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ శ్రీ సిద్ధి బుద్ధి వినాయక విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగిందని, ఒక దేవాలయం నిర్మిస్తే అది యుగయుగాలుగా భవిష్యత్ తరాలకు వారసత్వ సంపదగా ఉండడమే కాకుండా హైందవ ధర్మాన్ని, శాంతిని కాపాడిన వారమవుతా మని ప్రతి ఒక్కరూ భక్తి అనే విత్తనాన్ని నాటితే ప్రపంచమంతా శాంతియుతంగా ఉంటుందని అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న మందడి శ్రీనివాసరావును అభినందిస్తున్నానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ విజయ గణపతి దేవాలయ కమిటీ, 9 వ ఫేస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, నాయకులు, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బహుజన వర్గాల స్ఫూర్తి ప్రదాత వీరవనిత చాకలి ఐలమ్మ

## ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

ఫతే నగర్ :సెప్టెంబర్ 10(వాయిస్ టుడే) మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతంనగర్ రజక సంఘం ఆధ్వర్యంలో ధోబీ ఘాట్ వద్ద చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అత్యంత పేద, వెనుక బడిన కులంలో జన్మించిన ఐలమ్మ తెలంగాణ బహుజన వర్గాల స్ఫూర్తి ప్రదాతగా నిలిచిందని, తెలంగాణ గడ్డమీద భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం, రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారిగా దొరలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి నిలిచిందన్నారు, పేద ప్రజల భూములను లాక్కోవడానికి ప్రయత్నించిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కార్పొరేటర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి అశోక్, ఆనంద్, భాగయ్య, ఎట్టయ్య, యోగి, శ్రీను తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# దళితులపై ఇంకెన్నాళ్లు ఈ వివక్ష?

**గచ్చిబౌలిలో బొడ్రాయి పండుగకు దళితుల బహిష్కరణ..**

**నిందితులను కఠినంగా శిక్షించాలి**

**అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నత్తి మైసయ్య డిమాండ్**

**77 ఏళ్ల స్వతంత్ర భారతంలో దళితులు ఇంకా అంటరాని వాళ్లేనా...?**

మేడిపల్లి, సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి):- బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించే కార్యక్రమం ప్రతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఆదివారంతో ఈ కార్యక్రమం 238 ఆదివారాలు పూర్తి చేసుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నత్తి మైసయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ

భారతదేశానికి స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడిచిన,శాస్త్ర సాంకేతికంగా భారత్ ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ ఇంకా కుల వివక్ష పోలేదని,బడుగు,బలహీన వర్గాలపై అగ్రకులాలు తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. హైదరాబాద్ మహానగరం శివారులో గచ్చిబౌలి ప్రాంతంలో ఒక ఊర్లో బొడ్రాయి పండుగ నిర్వహిస్తు ఆ గ్రామ అగ్రకుల పెద్దలు దళితులను ఆలయంలోకి రానివ్వకుండా,పండుగలో పాల్గొనకుండా బహిష్కరించడం ఇందుకు సజీవ సాక్ష్యం.. అని ఈ సంఘటనను అంబేద్కర్ ఆశయ సాధన సంఘం తీవ్రంగా ఖండిస్తుందని,ఈ ఘటన పై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి దళితులపై వివక్షకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని నత్తి మైసయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీరాములు,మందుల సూర్య కిరణ్, భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు ఎక్కిరాల లక్ష్మీ నరసయ్య,కమగల బాబు,బండారి సాయి,జి యాకయ్య, కంచి సతీష్,జై భీమ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.







# రోప్ స్కిప్పింగ్ ఛాంపియన్ షిప్ 2023 పోటీలకు ముఖ్య అతిథిగా మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి

పిర్జాదిగూడ,సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే) :తెలంగాణ రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోటర్ డామ్ ఇంటర్నేషనల్ స్కూల్ యందు నిర్వహించిన రెండవ రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ ఛాంపియన్ షిప్-2023 పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిలుగా పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ బైటింటి శారద ఈశ్వర్ రెడ్డి హాజరై క్రీడాకారులు చేసిన ప్రదర్శనలను స్వయంగా తిలకించారు.రెండు రోజుల పాటు జరిగిన ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో రోటర్ డ్యామ్ ఇంటర్నేషనల్ స్కూల్ , దేవేంద్ర విద్యాలయ, కేంద్ర విశ్వ విద్యాలయం -ఖమ్మం, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, తక్షసిల పబ్లిక్ స్కూల్, కేంద్ర విద్యాలయ నెం1-ఉప్పల్ పాఠశాలకు చెందిన సుమారు 180 మంది క్రీడాకారులు పాల్గొని వారి నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అనంతరం పోటీలలో వివిధ విభాగాలలో ఉత్తమ ప్రదర్శనతో మొదటి స్థానంలో విజేతలుగా నిలిచిన రోటర్ డామ్ ఇంటర్నేషనల్ స్కూల్, రన్నరప్ గా దేవేంద్ర విద్యాలయ పాఠశాలకు చెందిన క్రీడాకారులకు మేయర్ ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ ఛాంపియన్ షిప్-2023 పోటీలు ఇక్కడ నిర్వహించడం సంతోషంగా ఉందని ఈ పోటీల ద్వారా ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించే గొప్ప అవకాశాలు లభిస్తాయన్నారు. స్కిప్పింగ్ పోటీల్లో అబ్బాయిలు, అమ్మాయిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారని, వివిధ రకాలుగా విద్యార్థులు చేసిన విన్యాసాలు ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. ఇక్కడ పాల్గొన్న క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శనలు చేసి ఉన్నత స్థాయిలో నిలబడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భాను ప్రకాష్ నాయర్, ప్రిన్సిపల్ రూప రెడ్డి, డైరెక్టర్ శ్వేతా రెడ్డి, నాయకులు ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కంట్రీ చికెన్ షాప్ ప్రారంభించిన ఉప్పల్ బి ఆర్ ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్,సెప్టెంబర్10 (వాయిస్ టుడే ప్రతినిధి):-సైనిక్ పూరి లోని నిర్మల్ నగర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కంట్రి చికెన్ షాప్ ఉప్పల్ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార రంగలో రాణించాలి అని నూతన టెక్నాలజీ తో ఏర్పాటు చేసిన ఈ కంట్రి చికెన్ షాప్ దిన దినాన అభివృద్ధి చెందలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షాప్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆశీస్సులు కార్యకర్తలే నా బలం

## ప్రజల చూపు బిజెపి వైపు.. బిఆర్ఎస్ ప్రభుత్వంపై విసిగిన ప్రజలు

మేడ్చల్ ప్రతినిధి ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 10 :- బీజేపీ నుంచి మేడ్చల్ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి కోసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన మేడ్చల్ మన బిజెపి మన స్థానికుడు అనే నినాదంతో బిజెపి కుటుంబ సభ్యులతో కలిసి ముందుకెళ్తామని చెప్పారు మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గాన్ని అవినీతికి అడ్డాగా మార్చాడు దీనిపై ప్రజలు తిరగబడి రోజులు ముందున్నాయి ప్రజలు కార్యకర్తల సహకారంతో మేడ్చల్ గడ్డపై బీజేపీ జెండా ఎగరవేస్తామన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారని ప్రజల చూపు బిజెపి వైపు ఉందని అన్నారు




# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి

మల్లాపూర్, సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే) : మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్లో గల న్యూ నరసింహ నగర్ కాలనీవాసులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న వారి కళా సహకారమైంది రైల్వే జోన్ నుండి రెసిడెన్షియల్ జోన్ కు మార్పు చేస్తూ ఉత్తర్వులు జారీ అయినందున వారి సంబరాలు మిన్నంటాయి ఈ సంబరాలలో పాలుపంచుకునీ వారికి సంఘీభావం తెలిపిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి .వివిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ మల్లాపూర్ లో ఆమిదాల కరుణాకర్ గౌడ్ కూతురు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఉప్పల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కప్పర సాయి గౌడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కప్పర సాయి గౌడ్ కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలకల నరసింహారెడ్డి, స్టార్ రెడ్డి, రాజేష్, తెలంగాణ రాష్ట్రం మహిళా విభాగం కార్యదర్శి జమీల బేగం, భాను గౌడ్, మల్లేష్ యాదవ్, కరాటే రాఘవ, ఉప్పల్ నియోజకవర్గం మైనార్టీస్ వైస్ చైర్మన్ జహీరుద్దీన్, జితేందర్ రెడ్డి, అమీర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లక్ష్మీనారాయణ కాలనీని ఇండస్ట్రియల్ జోన్ నుంచి రెసిడెన్షియల్ జోన్‌గా మార్చడం సంతోషకరం

## ఉప్పల్ టిఆర్ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి



ఉప్పల్,సెప్టెంబర్10 (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ లోని లక్ష్మీనారాయణ కాలనీలో గత 35 సంవత్సరాలుగా ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్య ఇంట్రెస్ట్ జోన్ ఇండస్ట్రియల్ జోన్ వల్ల ఆ కాలనీ అంతా కూడా ఎన్నో సమస్యలను ఎదుర్కోవడం వల్లఎదుర్కొంటున్న విషయం మన ఉప్పల ప్రజానీకంతా తెలుసు. అట్టి సమస్యను ఉప్పల్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి చొరవ తీసుకొని శాశ్వత పరిష్కారంగా ఇండస్ట్రియల్ జోన్ నుంచి రెసిడెన్షియల్ జోన్ గా మార్పించడం జరిగింది.దానికి ఈరోజు లక్ష్మీ నగర్ కాలనీవాసులు అందరు కూడా బండారు లక్ష్మారెడ్డి గారిని అభినందిస్తూ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో లక్ష్మీనారాయణ కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని లక్ష్మారెడ్డిని సత్కరించి అభినందించి ఆశీర్వదించడం జరిగింది. వచ్చే ఎన్నికల్లో పెద్ద ఎత్తున లక్ష్మి నగర్ కాలనీ నుంచి మా అభిమానాన్ని ఓట్ల రూపంలో చాటుకుంటామని తెలియజేశారు.



# బోడుప్పల్ ఆర్ కన్వెన్షన్‌లో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి పుట్టినరోజు వేడుకలు

## హాజరైన కార్మిక & ఉపాధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి

బోడుప్పల్, సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి పుట్టినరోజు సందర్భంగా R కన్వెన్షన్ నందు ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వాయించారు. ఈ వేడుకలో రాష్ట్ర కార్మిక & ఉపాధి కల్పన శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి ,పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ మేయర్ సామల బుచ్చి రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి గ్రంథాలయ చైర్మన్ దర్గ దయకర్ రెడ్డి, కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్ గౌడ్, తదితర బీఆర్ఎస్ డివిజన్ కార్పొరేటర్లు, కో -ఆప్షన్స్ సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొని పుట్టినరోజు సందర్భంగా వారిచే కేక్ కట్ చేయించి గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**వాట్సాప్ గ్రూప్‌లలో వచ్చిన మెసేజ్ కు సానుకూలంగా స్పందించి...**

# మంత్రి హరీష్ రావు సహకారంతో నిమ్స్ హాస్పత్రిలో నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తికి వైద్యం



హైదరాబాద్ వాయిస్ టుడే : కరీంనగర్ జిల్లా,వెల్గతుర్తి మండలం,పడకల్ గ్రామానికి చెందిన, మేకల పద్మ వయసు 55 సంవత్సరాలు, అనారోగ్యంతో హైదరాబాదులో గల నిమ్స్ హాస్పిటల్లో అడ్మిట్ కావడం జరిగింది. చాలా నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడం వల్ల గ్రూపులలో ఆ మెసేజ్ చూసిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, దండు రాజుగారు స్పందించి 24 గంటల లోపే గౌరవ వైద్య మరియు ఆరోగ్య శాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు అన్నగారి సహకారంతో ఎల్ ఓ సి ఇప్పించి ట్రీట్మెంట్ జరిపించడం జరిగింది. ఇంత సహాయం చేసిన మంత్రి గారికి, రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి వారి కుటుంబ సభ్యులు ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక శాఖ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఐండ్ల రాము, భారత జాగృతి కామారెడ్డి జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ కామటి శేఖర్,సిద్ధిపేట్ బిఆర్ఎస్ యూత్ నాయకులు భరత్,పోతుల భూపతి, పోతుల లక్ష్మణ్, దాసరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 35వ డివిజన్‌లో ఎర్రబెల్లి ప్రదీప్‌రావు నాయకత్వంలో బిజెపిలో భారీగా చేరికలు

వరంగల్ (వాయిస్‌టుడే): వరంగల్ తూర్పు నియోజకవర్గం 35వ డివిజన్ ఇనుముల అజయ్ అధ్యక్షతన, డివిజన్ లోని బిఆర్ఎస్ నాయకులు వైట్ల గణేష్ సమక్షంలో 35, వ డివిజన్ శివనగర్, ఎసి రెడ్డి నగర్ కు చెందిన 100 మంది బి.ఆర్. ఎస్. యువకులు మహిళలకు కాషాయ కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు

ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ ప్రజలు ముఖ్యంగా యువత బిజెపి పట్ల, ప్రధాన మంత్రి నరేంద్రమోడీ యొక్క పరిపాలనా దక్షత పట్ల, సంక్షేమ పథకాలకు ఆకర్షకులై పెద్ద ఎత్తున బిజెపి పార్టీలోకి చేరుతున్నారన్నారనీ అన్నారు. స్తానిక ఎమ్మెల్యే తమ సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని, కనీసం తమ కష్టాలను చెప్పుకుందామంటే ఇన్నిరోజులు అందుబాటులో లేకుండా పోయాడని తమ ఆవేదనను తెలియజేశారన్నారు. ఇన్ని రోజులు తమ సమస్యలను పట్టించుకోని బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దళిత బందు, బిసి బందు అనే పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఆ పథకాలు కూడా కేవలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకే అందజేస్తున్నారని, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని వరంగల్ తూర్పు ప్రజలు మీ చేతిలో మోసపోసేపోయేంత అమాయకులు కాదన్నారు. ఈ పథకాల ఆశ చూపే రెండు సార్లు అధికారంలోకి వచ్చారన్నారు. ఈసారి మీ పప్పులు ఉడకవని ఘాటుగా విమర్శించారు.

ముఖ్యంగా వరంగల్ నగరంలోని పేదలకు జీవనోపాధి



లేకుండా పోయింది. యువతకు నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉన్నది. ఈ సమస్యలకు పరిష్కారం చూపే దిశగా స్థానికి ఎమ్మెల్యే చొరవచూపకుండా ఎంతసేపు హంగూ ఆర్భటాలు, ల్యాండ్ మాఫియా, భూకబ్జాల పై దృష్టి పెట్టి కోట్లు సంపాదించుకుంటున్నారని విమర్శించారు. నగరానికి ఏ ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేక పోయారనీ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, వారి కుటుంబం చేతుల్లోనే అధికారన్ని పెట్టుకొని వారి ప్రాంతాలను మాత్రమే అభివృద్ధి చేసుకొంటూ ఇతర ప్రాంతాల అభివృద్ధిని పట్టించుకోవడం లేదన్నారు. టెక్స్ టైల్ పార్క్ తొందరగా ఏర్పాటైయినట్లయితే లక్షల మంది యువతకు జీవనోపాధి లభించేది. స్మార్ట్ సిటీ పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం కాంట్రిబ్యూషన్ ఫండ్ చేయకపోవడంతో ఆ పనులు పూర్తికావడం లేదని విమర్శించారు.

నియోజకవర్గ కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఎవరికి ఏ ఆపద వచ్చిన తనను సంప్రదించాల్సిందిగా ప్రజలను కోరారు. వరంగల్ నగరం ఏమైనా అభివృద్ధి చెందిందంటే అది కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అని వివరించారు. రాబోయే ఎన్నికల్లో వరంగల్ తూర్పులో కాషాయ జెండా ఎగురవేయటం కాయమన్నారు. నగర ప్రజలు బిఆర్ఎస్ పార్టీ పాలనపై అసహనంతో ఉన్నారన్నారు. చేరికల అనంతరం ఏసి రెడ్డి నగర్, బ్యాంక్ కాలనీ లలో పర్యటించారు. ప్రదీప్ రావు ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు, కష్టాలను అడిగి తెలుసుకున్నారు. బిజెపి పార్టీలో చేరినవారిలో కొంతం మహేష్, కేశపాక రాజు, పాశం అజయ్, దరిపెల్లి రాజు, ములుగు రాజు, ఎం.డి.కరీమ్, మిట్టపెల్లి నాగరాజు, నెతవతి కళ్యాణి, ముత్తినేని పద్మ, ముక్కెర సరోజన, ఎం.డి.సర్వర్ బి, దనిశెట్టి రమ, గైయ్ రాఖేష్, విజయ్ ఎనగందుల, మేకల కట్టయ్య, గగ్రల మల్లయ్య, కందకట్ల రాజయ్య, వద్ది వెంకన్న, వద్ది రజిత, యాకంశెట్టి రాజు, బండారి రాజు, బండారి కవిత, ప్రతపగి, రాజు, గటిక రాజు, అనుమాల సునిత, ఎస్.డి.మైముద్, మేడిపెల్లి సుధ, మేడిపెల్లి, మహేష్, గజ్జెల అశోక్, ఎం.డి.కరిషమ్, ఎం.డి.రహెమాన్ బీ, గజ్జెల రాఖేష్, నిమ్మల సరోజన తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పిట్టల వెంకన్న, చింతల నవీన్, చింతం రాజు, భూపతి క్రిష్ణ, చంద రాజు, ఎం.డి.యాకూబ్, రజినీకాంత్, బొత్త రాజు, గుండు సునిల్, యూనస్ తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.



## పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం...!

### శాసనమండలి సభ్యులు ఎల్.రమణ, ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని, సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే) ఫంక్షన్ హాల్లో పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం లో శాసనమండలి సభ్యులు ఎల్.రమణతో కలసి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పద్మశాలిల సంక్షేమానికి పేద్దపీట వెస్తున్నరన్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరం దేశంలో ఏ రాష్ట్రం లో నెతన్నలను పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెత కార్మికులు ఆసరా పథకం నేత భీమా అందిస్తుంది అన్నారు. నేత కార్మికులకు పని కల్పించాలనీ అర్దికంగా అదుకోవాలనీ బతుకమ్మ చీరాల తయారికి నేత కార్మికులకు అందించడం జరిగిందన్నారు. రామగుండం నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో చరిత్రలో నిలిచిపోయ్యెలా ఈ ప్రాంతంలో అలుపెరగని పోరాటం సాగించామన్నారుపద్మశాలి కులబంధవులు తమతో పాటుగా తెలంగాణ ఉద్యమం లో పాల్గొన్నరన్నారు. రామగుండం నియోజకవర్గం పద్మశాలి కులబంధవుల ఆత్మ గౌరవ భవనాల నిర్మాణాల కోసం మార్కండేయ కాలనీలో 20 లక్షలు 8 వ కాలనీలో 10 లక్షలు ఎన్టీపీసీలో స్దలం ఎలకలపల్లిలో నిధులు కెటాయుంచామన్నారు. ఈ కార్యక్రమం లో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి అడ్డాల రామస్వామి బోడ్డు రవీందర్ నూతి తిరుపతి కార్పోరేటర్ బాల రాజ్ కుమార్ పద్మశాలి సంఘ నాయకులు గుండేటి శ్రీనివాస్ మండల సత్యనారాయణ చిప్ప రాజేశం ఆడెపు శంకర్ అందే సదానందం వంగ వీరస్వామి రాజ్ గోపాల్ వంగర శ్రీనివాస్ సిరిమల్ల మధు వడ్డేపల్లి దినేశ్ చిప్ప రజిత శ్రీనివాస్ విజయ చంద్రశేఖర్ నాగమనీ పాల్గొన్నారు.



## టిపిఈటిసి జిల్లా అధ్యక్షుడిగా సుధాకర్ ప్రమాణ స్వీకారం

భద్రాచలం, సెప్టెంబర్ 10 (వాయిస్ టు డే) నియోజవర్గ ప్రైవేట్ ఎలక్ట్రికల్ ట్రేడ్ యూనియన్ టి పి ఈ టి సి (బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘం )అధ్యక్షులు చుక్క సుధాకర్ నేడు జిల్లా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న సందర్భంగా ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరై ఎలక్ట్రిక్ కార్మికుల సమస్యలు ఏవి ఉన్న వాటిని ప్రభుత్వం దృష్టికి తిసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషిచేస్తానని,నావంతుగా 3 సెంట్ల స్థలాన్ని కేటాయించడం జరిగింది.తదుపరి బిల్డింగ్ నిర్మాణం డా:తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే గా గెలుపొందిన తరువాత నిర్మాణం చేపడతానని అన్నారు.వారికీ, అర్హులైన వారికీ బీసీ బంధు,దళిత బంధు వచ్చేవిదంగా నావంతు ప్రయత్నం చేస్తానని యూనియన్ సభ్యులకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా జిల్లా యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికైన చుక్క సుధాకరుగారిని భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావుని శాలువాతో సత్కరించడం జరిగింది. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ ఉపాధ్యక్షులు రాజేశ్వర్ రావు, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.



## నా మట్టి నా దేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎర్రబెల్లి ప్రదీప్ రావు

వరంగల్ జిల్లా బ్యూరో : దేశవ్యాప్తంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా "మేరీ మట్టి మేరీ దేశ్" (నా మట్టి నా దేశం) కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో, దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పిలుపుమేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సూచనల మేరకు "మేరీ మట్టి మేరీ దేశ్" నినాదంతో వరంగల్ 35వా డివిజన్ లోనీ ఇంటింటికి వెళ్లి మట్టి సేకరించే కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామాన్ని గుర్తుకు చేసుకోవడంతో పాటు ఈ 75 ఏళ్లలో దేశం సాధించిన రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పురోగతిని ఓ ఉత్సవంలా ఈ కార్యక్రమం ద్వారా స్మరించుకొనున్నమని అన్నారు. అజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 7500 ప్రాంతాల నుంచి సేకరించిన మట్టి అమృత కలశల యాత్రతో దేశ రాజధాని ఢిల్లీ చేరతుందని అన్నారు. ఎంపిక చేసిన ప్రతినిధులు అమృత కలశలను ఢిల్లీకి తీసుకువెళ్లి ఏక్ బారత్ శ్రేష్ట భారత్ కు ప్రత్యేకంగా అమృత కలశాలతో మట్టి, మొక్కలను సేకరించి ఢిల్లీలోని అమరవీరుల స్మృతి వన సమీపంలో జాతీయ యుద్ధ మాలిక స్తూపం పక్కనే అమృత వాటిక పేరుతో ప్రత్యేక స్థూపాన్ని ఏర్పాటు చేయనున్నరని అన్నారు. దేశాన్ని సశ్యశామాలం చేయాలనీ చూసే దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీపై బీజేపీ పై సమస్త దేశ మానవాలి ఆశీర్వాదం ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## మూడు కోట్లతో గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి సీఎం కేసీఆర్: ఎమ్మెల్యే చల్లా



పరకాల (వాయిస్ టుడే) మొగిలిచర్ల గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మరెడ్డి అన్నారు ఆదివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో 15,16 డివిజన్లో పర్యటనలో భాగంగా 3 కోట్ల రూపాయలతో గ్రామంలో నూతనంగా చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఈ ఏడాది మార్చిలో కురిసిన అకాల వర్షాల పంట నష్టపోయిన రైతులకు చెక్కులు పంపిణీ చేశారు. రైతులు పడే కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రిగా కేసీఆర్ రైతు బాంధవుడయ్యారు అని అన్నారు అదేవిధంగా గీసుగొండ మండలంలో కూడా పర్యటించి కొమ్మాల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మార్చిలో కురిసిన వర్షాలకు గాను విశ్వనాధపురం, సూర్యా తండా, కొమ్మాల, నంద నాయక్ తండ, గ్రామంలో నష్టపోయిన 1729 మంది రైతులకు గాను 1 కోటి 45 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

## ఆవునూర్ రజక సంఘం అధ్యక్షులు నక్కదాసరి రవి అధ్వర్యంలో చాకలి ఐలమ్మ 38 వ వర్ధంతి వేడుకలు



ముస్తాబాద్ సెప్టెంబర్ .10 (వాయిస్ టుడే ప్రతినిధి) జరిగినవి.లిముఖ్య అతిథిగా సర్పంచ్ బద్ధీ కల్యాణి భాను, ఎంపీ టీసీ సౌల్ల లలిత (క్రాంతి)లి రజక సంఘ కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ 128 వ జయంతి ఈ నెల 26 వ తేదీన నూతన విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు దీనికి రజక కుల బందవులు ప్రతీ ఒక్కరు పాల్గొనాల్సిందిగా పిలుపును ఇచ్చారు, ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ఉత్పత్తి కులాల అభివృద్ధే ధ్యేయంగా ప్రతీ ఒక్కరు ముందుకు సాగాలని పేర్కొన్నారు.

## జమ్మికుంటలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



జమ్మికుంట: చాకలి ఐలమ్మ వర్ధంతినీ పురస్కరించుకుని జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు వరగంటి.సదానందం అధ్వర్యంలో లో బైక్ ర్యాలీ నిర్వహించి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ తక్కల్లపెల్లి.రాజేశ్వర్ రావు, వార్డ్ కౌన్సిలర్ పొనగంటి. సారంగపాని పాల్గొనగా రజక సంఘం తరుపున దబ్బెటి. రవీందర్, రాచమల్లు.రవి, రాము, ఎజ్జ.తిరుపతి, మల్లికార్జున్, శ్రీనివాస్, శంకర్, కిరణ్, సారయ్య, పరుశురాం, సంపత్, పాపయ్య మరియు తదితర రజక సోదరులు పాల్గొని విజయవంతం చేశారు.



## నిరుపేద గర్భిణీ స్త్రీకు పోషకాహారం, పంపిణీ

గోదావరిఖని, సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే): నీడ సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద గర్భిణీ స్త్రీకి బియ్యం, పోషకాహారం, పండ్ల పంపిణీ కార్యక్రమం. స్థానిక ఇంద్రనగర్ నివాసం ఉంటున్న 5నెలల గర్భిణీ స్త్రీ వేముల నందినికి అంగన్వాడి సెంటర్ లో ఇచ్చే పోషకాహారం తప్ప ఎలాంటి సరైన ఆహారం అందలేని పరిస్థితిలో ఉంది. వీరి దీన స్థితిని ఇందిరానగర్ వన్ అంగన్వాడి టీచర్ రజిత ద్వారా విషయం తెలుసుకున్న నీడ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పల్లెర్ల రమేష్ గౌడ్ వారి ధాత యూనియన్ బ్యాంకు ఉద్యోగి కరణ్ తండ్రి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా నందినికి బియ్యం, నెలకు సరిపడా పోషకాహారం, పండ్లు అందించారు. ఈ సందర్భంగా నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ మాట్లాడుతూ వేముల నందిని దీనస్థితి తెలుసుకొని పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా పుట్టాలని ఈ రోజు నుండి దత్తత తీసుకోని ప్రతి నెల ఇలాగే డెలివరీ అయ్యే వరకు ధాత కరణ్ సహాయంతో అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సత్యనారాయణ సహాయాన్ని కొనియాడారు. జన్మదినం సందర్భంగా ఇలాంటి పుణ్య కార్యక్రమం చేయడం గొప్ప విషయమని పలువురు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలిగేటి సాయి ప్రకాష్ , అంగన్వాడీ టీచర్ రజిత బాణమ్మ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

భద్రాచలం, సెప్టెంబర్ 10 ( వాయిస్ టు డే ) భద్రాచలం ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ సమావేశం ఆదివారం స్థానిక జ్యోతి కాన్వెంట్ హై స్కూల్ నందు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, జిల్లా అధ్యక్షులు బండి లక్ష్మన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై వాటి పరిష్కారానికి అసోసియేషన్ చేసినటువంటి కృషిని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల రికగ్నిషన్ రెన్యూవల్ కు సంబంధించి ఆయా పాఠశాలల కరస్పాండెంట్ ఎటువంటి ఇబ్బంది కలగకుండా రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లా ఉన్నతాధికారుల తో సమన్వయం చేసుకుంటూ అండగా ఉన్నామని ఉద్ఘాటించారు అలాగే భవిష్యత్తులో కూడా అసోసియేషన్ లో ఉన్నటువంటి ప్రతి ప్రైవేటు పాఠశాలల కు ఎటువంటి సమస్య వచ్చినా తమ ముందుండి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం భద్రాచలం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పలివెల రవికుమార్( కోమల హై స్కూల్ భద్రాచలం) , ప్రధాన కార్యదర్శిగా అనుమాండ్ల శ్రీధర్ రెడ్డి( జ్యోతి కాన్వెంట్ హై స్కూల్ భద్రాచలం) , కోశాధికారిగా గోడపర్తి రాంబాబు( శాంతి విద్యా నికేతన్ నాగినేని ప్రోలు) , ఉపాధ్యక్షులుగా బి నాగేశ్వరరావు( బ్రిలియంట్ హై స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ సారపాక) , జాయింట్ సెక్రటరీగా గౌరీ శంకర్( శాంతి విద్యా నికేతన్ హై స్కూల్ చర్ల) , ఈసీ సభ్యులుగా పి సురేష్ బాబు( సమత హై స్కూల్, భద్రాచలం, జె మణికంఠ(గౌతమ్ మోడల్ స్కూల్ భద్రాచలం) , లైక్ పాషా( న్యూ సెంచరీ హై స్కూల్ బూర్గంపాడు) , గిరి( గురుదేవ్ హైస్కూల్ చర్ల), ఈ సమావేశంలో కేశవ్( రూప స్కూల్ భద్రాచలం) , కోటిరెడ్డి( శ్రీనివాస విద్యానికేతన్ లక్ష్మీపురం) , కిషోర్( దివ్య హై స్కూల్, భద్రాచలం) రమణ( దివ్య హై స్కూల్, భద్రాచలం) తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలు

ముస్తాబాద్ సెప్టెంబర్ .10 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల. జిల్లా. ముస్తాబాద్ మండలం చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మండలం రజక సంఘం నాయకులు మరియు మండల అధ్యక్షులు కొత్తపల్లి నారాయణ మరియు మీరు దొడ్డి యాదగిరి దీటీ నర్సింలు సుద్దాల దేవయ్య మిరుదొడ్డి భాను మరియు అన్ని గ్రామాల రజక గ్రామ శాఖ అధ్యక్షులు మరియు అన్ని గ్రామాల రజక సంఘం నాయకులు పాల్గొని ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నటువంటి రజక సంఘం నాయకులకు అన్ని గ్రామల శాఖ అధ్యక్షులకు మండలాధ్యక్షుడు కొత్తపల్లి నారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
సోమవారం, 11 సెప్టెంబరు, 2023

## ప్రజల చేతుల్లో ఉన్న అత్యంత శక్తివంతమైన ఆయుధం ఓటు

### గంభీరావుపేట బి జె పి మండల అధ్యక్షుడు గంట అశోక్



గంభీరావుపేట సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి) : ప్రజా పాలన కొరకు ప్రతి ఐదు సంవత్సరాలకు వచ్చే ఎన్నికలలో ప్రభుత్వాలను ఏర్పాటు చేయడానికి మన దగ్గర ఉన్న అస్త్రం ఓటు అలాంటి విలువైన ఓటును గౌరవించడం మనందరి బాధ్యత అని గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గంట అశోక్ అన్నారు. గంభీరావుపేటలో "వాయిస్ టుడే" తో ఈ సందర్భంగా మాట్లాడుతు. ఓటును అమ్ముకోవడం ద్వారా మన స్వేచ్ఛను కోల్పోవడంతో పాటు, మన బ్రతుకులను మనమే బానిసలుగా ,మార్చుకుంటున్నమన్నారు. మన చేతిలో అధికారం ఇచ్చే ఓటు ఉన్నప్పటికీ రాజకీయపార్టీలు,నాయకులు వెదజల్లే చిల్లర డబ్బుల కోసం, మద్యం కోసం ఆశపడి మన భవిష్యత్తును అమ్ముకుంటున్నామని గంట అశోక్ అన్నారు. ఒక్కసారి ప్రజల చేతిలో ఉన్న అత్యంత శక్తివంతమైన ఓటును ప్రలోభాలకు లొంగకుండా విచక్షణతో ఆలోచించి సరైన పాలకులను ఎన్నుకుంటే మనమిచ్చిన అధికారం ప్రజలను గౌరవించేదిగా ఓటుకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా ఉంటుందని బిజెపి గంభీరావుపేట మండల అధ్యక్షుడు అశోక్ అన్నారు.



## తెలంగాణ ఉద్యమ వీర నారి చాకలి ఐలమ్మ వర్ధంతి

రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలోని స్థానిక చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఐలమ్మ 38 వ వర్ధంతి పురస్కరించుకుని రజక సంఘం అధ్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి అతిథిగా హాజరైన కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అమర వీర మహిళా ఐలమ్మ ఆమె తెలంగాణ కు పోరాట స్ఫూర్తి నింపిన గొప్ప నాయకురాలు అని భూమి భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని రగిల్చిన అగ్ని కణంల అనాడు చిట్యాల ఐలమ్మ. దొరలను నిజం పాలనను వ్యతిరేకించి ఎదురించి నిలిచిన గొప్ప పోరాట యోధురాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘంసభ్యులు .భూమయ్య , గంగాధర్ ,రాజు, కే రాజం, బి గంగాధర, బి. శ్రీనివాస్. నాగరాజు ,వివేక్, సాగర్,శేకర్, రవి తదితరులు పాల్గొన్నారు



## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను పట్టుకుని రిమాండ్‌కు తరలించిన దుబ్బాక పోలీసులు

దుబ్బాక (వాయిస్ టుడే )న్యూస్ సెప్టెంబర్ 10, సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ పరిధిలోని వరుసగా దేవాలయాలలో ఉండి దొంగతనానికి పాల్పడుతున్న ఇద్దరు దొంగలను దుబ్బాక పోలీసులు చాక చక్యంగా పట్టుకున్నారు దుబ్బాక గంగరాజు, తెలిపిన వివరాల ప్రకారం గత వారం రోజుల క్రితం దుబ్బాక పట్టణంలోని బాలాజీ దేవాలయం తో పాటు మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట లో ఎల్లమ్మ దేవాలయం హనుమాన్ దేవాలయంలో హుండీలను ఇద్దరు దొంగలు ఎత్తుకెళ్లారు దీనితో ఆలయంలో సిసి ఫుటేజ్ ని ఆధారంగా దుబ్బాక SI, గంగరాజు ఆధ్వర్యంలో ID పార్టీ కానిస్టేబుల్ రాంజీ, రాజి రెడ్డి, సాయి కృష్ణతో కూడిన ప్రత్యేక బృందం సిసి ఫుటేజ్ ఆధారంగా దొంగల పైన నిగవుంచి చాకచక్యంగా గుర్తించి శనివారం పట్టుకున్నారు దుబ్బాక మండలం శిలాజి నగర్ గ్రామానికి చెందిన మహేందర్, గంభీర్ పూర్ గ్రామానికి చెందిన మరొక వ్యక్తిని పోలీసులు గుర్తించారు ప్రత్యేక బృందం వారిని విచారించడం జేలసాలకు అలవాటు పడి చేతుల్లో డబ్బులు లేక దొంగతనాలను తామే చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారు దీనితో నిందితులను పోలీసులు కోర్టులో హాజరు పరిచారు దొంగతనాలను పట్టుకున్న ప్రత్యేక బంధాన్ని CI మున్నూరు కృష్ణ, అభినందించారు.



## వీరనారి చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకుందాం

నిర్మల్ జిల్లా. సెప్టెంబర్. 10(వాయిస్ టుడే) వీరనారి చాకలి ఐలమ్మ ను స్ఫూర్తిగా తీసుకుందామని పలువురు నాయకులు అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ముధోల్ మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ తెగువ, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పి ఎందరికో ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనిల్, వీడిసి అధ్యక్షుడు నారాయణ, కార్యదర్శి మైత్రి సాయినాథ్, బీజేపీ నాయకులు కోరి పోతన్న, వరగంటి జీవన్, సాయినాథ్, నాయకులు మోహన్ యాదవ్, గడ్డం సుభాష్, రజక సంఘం అధ్యక్షులు శ్యామ్,సభ్యులు శివరాం,బాలాజీ, నారాయణ, సాయినాథ్, రాజు, జలన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా రంగా కిరణ్ దరఖాస్తు



కొత్తగూడెం/సెప్టెంబర్ 10(వాయిస్ టుడే) : రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం అసెంబ్లీ అభ్యర్థిగా తమకు అవకాశం కల్పించాలంటూ హైదరాబాద్ రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవి రంగాకిరణ్ దరఖాస్తు అందచేశారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు దరఖాస్తులు అందజేయడానికి ఆఖరి రోజు కావడంతో ఆయన ఆదివారం రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు పరిశీలన కొరకు అందజేశారు. ఈసందర్భంగా కేవి రంగాకిరణ్ మాట్లాడుతూ పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్తగా పార్టీ అభివృద్ధి కొరకు చేసిన కృషి, సనాతన ధర్మాన్ని హిందుత్వ భావజాలాన్ని భావితరాలకు అందించేందుకు ఆయన చేసిన ఆధ్యాత్మిక,పలు సేవా కార్యక్రమాల తోపాటు బిసి సామాజిక వర్గం కావడంతో పార్టీ ఆయనకు పోటీ చేసే అవకాశం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలతో పాటు స్థానిక ప్రజా సమస్యలపై పలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. సింగరేణి లో బిఎంఎస్ , పార్టీ వివిధ క్షేత్రాల అభివృద్ధి కొరకు కృషి చేసారు. మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ చేపట్టిన ప్రజా సంగ్రామాయాత్ర లో ఈవెంట్స్ అండ్ ఇంటరాక్షన్ కమిటీ కన్వీనర్ గా 40 రోజులు పూర్తి సమయం కేటాయించి అంకితభావంతో పనిచేసి పార్టీ పెద్దల మన్ననలు పొందారు. హైదరాబాద్ జిహెచ్ఎంసి ఎన్నికల్లో రాంనగర్ కార్పొరేటర్ రవి చారి గెలుపులో ఆయన కీలకపాత్ర పోషించారు. దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికల్లో , ఖమ్మం కార్పొరేషన్, , కొత్తగూడెం మున్సిపాలిటీ ఎన్నికల్లో పనిచేశారు. ఓబిసి జాతీయ మీడియా సెల్ కోఆర్డినేటర్ గా పల్లె పల్లెకు ఓబీసీ గడప గడపకు బిజెపి కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మండలాల్లో విజవంతంగా పూర్తిచేశారు. ముఖ్యంగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో ఉన్న పలు ఆలయాల అభివృద్ధి కొరకు విశేష కృషి చేసారు. అదేవిధంగా మూడు సంవత్సరాలుగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో 50 వేల మంది భక్తులతో చేసిన లక్ష దీపోత్సవ కార్యక్రమం ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ఆర్కే చారిటబుల్ సర్వీస్ సొసైటీ ద్వారా కోవిడ్ సమయంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి అప్పటి జిల్లా కలెక్టర్ ఎంవి రెడ్డి తో ప్రశంసలు అందుకున్నారు. అదేవిధంగా మీడియా రంగంలో ఉండటం, బీసీ సామాజిక వర్గం కావడంతో బీసీ కులాల మద్దతు ఆయనకు అనుకూల అంశాలు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు , ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెర్వు శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా కోశాధికారి జల్లారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దుబ్బాక పట్టణంలో వడ్రంగి సంఘం భవనాన్ని ప్రారంభించిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక సెప్టెంబర్ 10 ( వాయిస్ టుడే ప్రతినిధి) సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో కుల సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అని మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు సిద్దిపేట జిల్లా గా ఎంపీ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ సర్కార్ కుల సంఘాలకు నిధులు మంజూరు చేసి వారిని ప్రోత్సహించే విధంగా తోడ్పడుతున్నారు రానున్నది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమని దుబ్బాక గడ్డమీద గులాబీ జెండా ఎగరవేయడం కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, నాయకులు పాల్గొన్నారు.

## నామట్టి నా దేశం: వర్రీ తులసిరాం



చేవెళ్ల...సెప్టెంబర్ 10(వాయిస్ టుడే)శంకర్పల్లి మండలం మిర్జాగూడ గ్రామంలో నా మట్టి... నా దేశం... కార్యక్రమంలో భాగంగా ఇవాళ చేవెళ్ల బిజెపి నాయకులు శ్రీ వర్రీ తులసి రామ్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు %వా% ప్రభాకర్ రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల బిజెపి సీనియర్ నాయకులు %వా% ప్రభాకర్ రెడ్డి, శంకర్పల్లి మండల జనరల్ సెక్రెటరీ రాజేంద్ర సింగ్, జనరల్ సెక్రెటరీ రామకృష్ణ రెడ్డి, శంకర్పల్లి కిషన్ మోర్చా ధనుంజయ్, మరియు పవన్ సింగ్, శివకుమార్ సింగ్, అనంతరామ్ కుమార్ సింగ్, గబ్బర్ సింగ్, కమల్ సింగ్, సంజీవరెడ్డి, ఓంకార్ సింగ్, హర్షిత్ సింగ్, మరియు బిజెపి పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అభివృద్ధి పథంలో ఒకటవ వార్డు మౌలిక సదుపాయాలు కల్పనలో ముందంజ

రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలోని ఒకటో వార్డు అభివృద్ధి పథంలో ముందున్నది పురపాలక సంఘం వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి ఈ వార్డ్ కౌన్సిలర్ కావడంతో అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు, వార్డులో సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఐమాక్స్ లైట్లు, అంబేద్కర్ విగ్రహం చుట్టు మినీ గార్డెన్ ఏర్పాటు చేశారు. గత అనేక సంవత్సరాల నుండి వాన వస్తె బతుకమ్మ వాగు పాత వంతెన పై నీరు చేరి ప్రజల రాకపోకల కష్టంగా మరేది దాంతో మండల వాసుల కష్టాలు చూసిన చూసిన ఆమె ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సహకారంతో నిధులు మంజూరు చేయించి నూతన వంతెన నిర్మాణం చేపట్టి అతి తక్కువ సమయంలోనే పూర్తి చేయించడంలో మేడమ్ పాత్ర ఎనలేనిది అనతి కాలంలో వార్డ్ గతంలో ఎన్నాడు లేని విధంగా అభివృద్ధి చెందినది అని ప్రజలు పేర్కొన్నారు.



## సబ్బండ వర్గాల అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా కెసిఆర్ పాలన: ఎమ్మెల్యే డా.సంజయ్

రాయికల్ (వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలో వడ్డెర సంఘ భవనాన్ని ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్ అని అన్నారు,జగిత్యాల నియోజకవర్గం లో వడ్డెర కాలనీలను గ్రామ పంచాయతీ లుగా మార్చడం ద్వారా స్వయం పరిపాలన దిశగా ముందడుగు వేయడం జరిగింది. నియోజకవర్గ లో అన్ని కుల సంఘాలకు నిధులు మంజూరు.. కుల సంఘాల భవనాల ఏర్పాటుతో కుల సంఘాల ఆత్మగౌరవం పెంపొందుతుంది. అన్ని కుల సంఘాలకు హైదరాబాదులో ఆత్మగౌరవ భవనాలకు స్థలం కేటాయించిన గొప్ప మనసున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీడీ పెన్షన్,కళ్యాణ లక్ష్మి, రైతు బందు,భీమా పథకాలు దేశానికి ఆదర్శం.గత ప్రభుత్వాలు కులవృత్తులను నిర్లక్ష్యం చేశాయి. కులవృత్తులు అంతరించకుండా నేడు ముఖ్యమంత్రి కుల వృత్తులు ప్రోత్సహానికి లక్ష రూపాయలు సాయం గొప్ప ఆలోచన... రాష్ట్రంలో విద్య ,వైద్యం,విద్యుత్ పై ప్రత్యేక శ్రద్ధ తెలంగాణ రాష్ట్రంలో నేడు అన్ని పాటశాలలో సన్న బియ్యం మరియు ఆంగ్ల మాధ్యమంలో విద్య బోధన తో కార్పొరేట్ స్థాయి విద్య అందుబాటులోకి వచ్చింది.తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ అమలు కావట్లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు ,వైస్ చైర్మన్ గండ్రరమాదేవి అచ్యుతరావు, పాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి,నాయకులు పల్లికొండ గంగాధర్, వడ్డెర సంఘ అధ్యక్షులు అశోక్, సభ్యులు, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు జరపండి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా



కొత్తగూడెం/సెప్టెంబర్ 10(వాయిస్ టుడే): నిజాం లకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాల వైపు నడిపించి తెలంగాణకు విముక్తి కలిగించి విశాల భారతంలో విలీనం చేసిన నాటి కమ్యూనిస్టు పోరాట యోధులు, అమరవీరులను స్మరించుకుంటూ సెప్టెంబర్ 11 నుంచి 17వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా వాడ వాడాలా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా పార్టీ, ప్రజా సంఘాల శ్రేణులకు పిలుపునిచ్చారు. సుజాతనగర్ మండల సిపిఐ కార్యాలయం రజబ్ అలిభవన్లో ఆదివారం జరిగిన మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజాం రాచరిక పాలనలో వెట్టిచాకిరి, అంటరానితనం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, కటిక దారిద్ర్యం హైద్రాబాద్ రాష్ట్ర ప్రజలను వెంటాడుతున్న తరుణంలో కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో ఆంధ్ర మహాసభ సంఘటిత ఉద్యమాలకు పిలుపునిచ్చి నిజాం రాచరిక వ్యవస్థను కూల్చివేయడం జరిగిందని, ఈ మహోద్యమంలో ఎందరో కమ్యూనిస్టులు, ఉద్యమకారులు నేలకొరిగారని వారి త్యాగాలను నేటితరానికి వివరించాల్సిన అవసరం ఉందన్నారు. నాడు రైతాంగ పోరాటంలో పంచిన భూముల్లో నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ మూడో వంతు కూడా పంచలేదని విమర్శించారు. కొంత మంది అవకాశవాదులు పోరాటాన్ని తామే చేసినట్లుగా చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సాయుధ పోరాటానికి తామే వారసులమంటూ బిజెపి నాయకులు రాజకీయంగా లబ్దిపొందేందుకు ప్రయత్నిస్తున్నారని, తెలంగాణ విముక్తికోసం త్యాగాలు చేసిందెవరో ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఈ నెల 11 నుంచి 17వరకు గ్రామ గ్రామాన ఉత్సవాలు నిర్వహించి సభలు, సమావేశాలు, జెండావిష్కరణ కార్యక్రమాలు చేపట్టి నాటి కమ్యూనిస్టుల స్ఫూర్తిని చాటాలని, సెప్టెంబర్ 17న హైద్రాబాద్లో జరిగే తెలంగాణ విలీన దినోత్సవ సభకు జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి భూక్య దస్రు, సంయుక్త కార్యదర్శి కొమారి హన్మంతరావు, మండల నాయకులు జక్కుల రాములు, వేల్పుల భాస్కర్, బాజోజు రవి తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం విత్తనాలతో రైతులకు మోసం..?

## రైతుల నిండా ముంచుతున్న ఫర్టిలైజర్‌లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవ్వాలి



కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి): జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల కేంద్రం లో రైతును రాజుగా చేస్తానన్న ప్రభుత్వ లక్ష్యం నాసిరకం విత్తనాల సరఫరా కేంద్రాలతో నీరు గారి పోతుంది. పిట్లం మండలంలోని కారేగాం గ్రామంలో రైతులు మండల కేంద్రంలోని కృషి కేంద్రంలో టాటా కంపెనీకి చెందిన మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు చేశారు. విత్తిన నుండి నానా తంటాలు పడుతూ పంటలను పండించారు. మొక్కజొన్నను చూస్తే ఏపుగా పెరిగినప్పటికీ వాటి కంకులు అభివృద్ధి చెందలేదు. ఈ విషయమై దుకాణం యజమాని దారున్ని రైతులు ఆశ్రయించగా తనకు ఏమీ తెలియదంటూ సదరు సీడ్ కంపెనీ యజమానిని పిలిపిస్తానని దాటవేశారన్నారు. కోరేగాం గ్రామానికి చెందిన కురుమ సాయిగొండ, కురుమ హనుమకొండ, సత్యవ్వ, బీరప్పలు కృషి ఫర్టిలైజర్ కేంద్రంలో దాదాపు 25 నుంచి 30 బ్యాగుల మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు చేసి విత్తినప్పటికీ కంకులు అభివృద్ధి చెంద లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు ఎకరాకు 30 వేల చొప్పున పెట్టుబడి పెట్టి లక్షల రూపాయలు నష్టపోయామని పంట చేతికొచ్చే సమయానికి ఈ విధంగా కావడంతో తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఫర్టిలైజర్ నిర్వాహకులు తమకు నష్టపరిహారం చెల్లించకపోతే ఆత్మహత్యలే శరణ్యం అంటున్నారు. ఇలా రైతులను నష్టపరుస్తున్న నకిలీ ఫర్టిలైజర్ కేంద్రాలను తనిఖీ చేయాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ.. రైతులను నిండా ముంచుతున్నారని ఆరోపించారు. అధికారులకు ఏమైనా చిత్తశుద్ధి ఉంటే రైతుల నిండా ముంచుతున్న ఫర్టిలైజర్ లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇలాంటి యజమానులకు వెన్నుదన్నుగా ఉంటున్నటువంటి అధికారులపై కూడా కొరడా జులిపియాల్సిన అవసరం ఎంతైనా ఉందని కరేగామా రైతులు ప్రజలు కోరుతున్నారు.

## జుక్కల్‌లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా : జుక్కల్ మండల కేంద్రంలో శనివారం రాత్రి 10 గంటల సమయంలో ట్రాన్స్పోర్ట్ అధికారులు పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు. 13 మందిని అరెస్ట్ చేసినట్లు జుక్కల్ ఎస్సై మురళి తెలిపారు. వారి నుండి 40,500 స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు.




## మద్నూర్ లో టి ఎస్ ఆర్ టి సి లాజిస్టిక్స్ (కార్గో) సెంటర్ ప్రారంభం

కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండల కేంద్రంలో టి ఎస్ ఆర్ టి సి లాజిస్టిక్ కార్గో సెంటర్ ఆదివారం రోజున బి. ఆర్.ఎస్ మద్నూర్ మండల ప్రచార కార్యదర్శి రచ్చ కుశాల్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. అదేవిధంగా వేగంగా భద్రంగా అంటూ పార్సెల్ రవాణాలో పేరుపొందిన టి ఎస్ ఆర్ టి సి లాజిస్టిక్స్ ఇప్పుడు మద్నూర్ మండల కేంద్రంలో కూడా ప్రారంభించడం జరిగింది. మద్నూర్ మండలంలో కూడా సేవలు ప్రారంభించడం సంతోషంగా ఉందని మండల వ్యాపారస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

బాన్సువాడ డిపో పరిధిలో బాన్సువాడ ,బిచ్కుంద, పిట్లం, ఎల్లారెడ్డి, నిజాంసాగర్, డో%శీ%గ్లీ,పెద్ద కొడప్గల్ మండలాల్లో ఇప్పటికే సేవలు అందిస్తున్న కార్గో విభాగం ఇప్పుడు త్వరలోనే దెగ్లూర్ , గోపాల్ పెట్ ,జుక్కల్ ,కంగ్టి మండలాల్లో కూడా ప్రారంభించబోతున్నామని, ప్రజలు వ్యాపారస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని నిజామాబాద్ లాజిస్టిక్స్ ఏటీఎం శ్రీనివాస్ తెలియజేశారు.ద

## బీఆర్ఎస్ లీడర్స్ మాటలు చెప్పడం కాదు.. చేతనైతే చేసి చూపించండి..



కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం సామాజిక సేవ చేసే మనాషిని అలా తన ప్రజల నుంచి దూరం చెయ్యడం ఇది చాలా బాధాకరం విజయ అన్న తోటి ప్రతి మనిషి ప్రేమ అభిమానం తోటి ఉంటారు. అలాంటి మనషి మీరు నమ్మించి గొంతు కొయ్యడం చాలా బాధాకరం రాబోయే రోజుల్లో మీరు ప్రజలలో తిరిగే రోజులు ఉండవు. బండివార్ విజయ్ దిప్టేషన్ రద్దు గురించి బీఆర్ఎస్ లీడర్స్ మీరు ఏదైతే ప్రెస్ మీట్ ఈచ్చారో మి యొక్క కపట నాటకాలు అపాలి. మీరు చెప్పే మాటలు మద్నూర్ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు యవతు మద్నూర్ ప్రజలు విజయ్ అన్నాను బదిలీ చేయడం వల్ల చాలా ఆగ్రహం తోని ఉన్నారు. అది మీ పార్టీ నష్టం వాటిల్లుతుంది అని చెప్పేసి ఏవో దొంగ నాటకాలు అడుతు నాంకే వాస్తే ప్రెస్ మీట్ ఈస్తే ప్రజలు మిమ్మల్ని నమ్ముతారు అనుకోవడం మి భ్రమ మి తోటి చేతనైతే ఎమ్మెల్యే హమ్మంత్ షిండే దగ్గర పోయి తనతోని మాట్లాడి విజయ్ అన్నని తిరిగి మెనుర్ రప్పించే ప్రయత్నం చెయ్యండి.

## ప్రతి ఆడబిడ్డకు చాకలి ఐలమ్మ స్ఫూర్తి



గంభీరావుపేట సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం రోజు గంభీరావుపేట మండలంలో ఐలమ్మ విగ్రహానికి..పలువురు పార్టీల నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఐలమ్మకు నివాళు లర్పించారు. అణుగారిన వర్గాల కోసం ధైర్య సాహసాలతో తెగువతో తిరుగుబాటు జెండా ఎగరేసిన వీరనారని గంభీరావుపేట మండల కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి ఎడబోయిన ప్రభాకర్ అన్నారు. చాకలి ఐలమ్మ ప్రతి ఒక్క ఆడబిడ్డకు స్ఫూర్తి అని ఐలమ్మ చేసిన సేవలు చిరస్మరణీయమని ప్రభాకర్ అన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

ఆర్మూర్, (వాయిస్‌టుడే) సెప్టెంబర్ 10: చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన ఆరోగ్యశాఖ చైర్మన్ సర్జన్ డాక్టర్ ఎం .జె .మధు శేఖర్ ,చేయూత సంస్థ మానస గణేష్ ") నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని"ఈరోజు దోబీ ఘాట్ వద్దగల చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆరోగ్యశాఖ చైర్మన్ సర్జన్ డాక్టర్ ఎం. జె .మధు శేఖర్ అలాగే చేయూత సంస్థ మానస గణేష్ కాజా పాషా ,ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెంట్ నాగరాజు ,సామ కృష్ణ పటేల్. " చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రాజు, రాము, సాయి, బాలు, జెండాగల్లి బి. రమేష్, దోబి గల్లి డాక్టర్ రాజన్న తదితరులు పాల్గొన్నారు .అనంతరం చేయూత సంస్థ మానస గణేష్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ చేసిన త్యాగాలను ఆమె చేసిన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని స్మరించారు. అనంతరం రాష్ట్ర ఆరోగ్యశాఖ చైర్మన్ సర్జన్ డాక్టర్ ఎం జె మధు శేఖర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ త్యాగం చాలా గొప్పదని అనగారిన వర్గాలను ఐకమత్యంతో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఎంతో త్యాగం చేసిన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఆడది అబల కాదు సబల అని నిరూపించిన మొట్టమొదటి వ్యక్తి ,అలాగే తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తెలంగాణసాయుధ పోరాటంలో ముందుండి పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మను ఎప్పటికీ మర్చిపోలేము అని తెలిపారు.



## శ్రీ మల్లికార్జున స్వామి గుడికి విరాళం

భువనగిరి మండలం (వాయిస్ టుడే సెప్టెంబర్: 10) పగిడిపల్లి గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి గుడికి విరాళంగా రూ.50,116/- అందజేసిన భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ ఈ కార్యక్రమంలో తోటకూరి వెంకటేష్ యాదవ్, ఏర్పుల జంగయ్య, మహేష్ యాదవ్, ఏర్పుల సత్తయ్య, నోముల తరుణ్ NSUI రాష్ట్ర కోఆర్డినేటర్, నరేష్, కృష్ణ, ఐలయ్య, మల్లేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు..



## బిఆర్ఎస్‌కు మరో ఎదురు దెబ్బ పార్టీ మారే యోచనలో మాచారెడ్డి ఎంపీటీసీ?

**బిజెపి జిల్లా నాయకులతో చర్చలు జరిగినట్లు విశ్వసనియ సమాచారం**

**మాచారెడ్డి మండలంలో బీసీ ఓట్లు చీలినట్టేనా ?**

కామారెడ్డి / మాచారెడ్డి సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే) కామారెడ్డి నియోజకవర్గంలో నీ మాచారెడ్డి మండలంలో వివిధ గ్రామ పంచాయతీలు లోయపల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో కేసీఆర్ కు ఓటు వేస్తామని ఏకగ్రీవ తీర్మానాలు జరుగుతున్న నేపథ్యంలో తీర్మానాలను ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించినప్పటికీ, మరోవైపు బిఆర్ఎస్ పార్టీ మాచారెడ్డి ఎంపిటిసి రావుల వినోద ప్రభాకర్ ప్రతిపక్ష పార్టీలవైపు చూడడం మాచారెడ్డి మండలంలో చర్చనీ అంశంగా మారింది. కామారెడ్డి నియోజకవర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేస్తుండడంతో ఆశావాహులు ఎక్కువ అవ్వడంతో స్వంత పార్టీ నేతల్లో మమ్మల్ని పట్టించుకుంటారో లేదోనని ఇప్పటినుండే గుబులు మొదలైంది. దాంతో బిఆర్ఎస్ పార్టీలో పలువురు నేతలు పార్టీ మారే అవకాశం ఉన్నట్టు విశ్వాసనీయ సమాచారం, ప్రతిపక్ష పార్టీలు కూడా పెద్ద ఎత్తున పార్టీ ఫండ్, పదవులు ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నాయని ఊహాగానాలు వెలువెత్తుతున్నాయి. మండల సీనియర్ నాయకులు కూడా తమకు ఎక్కడైతే గౌరవం ఉంటుందో ఆ పార్టీకి మొగ్గు చూపే దిశగా పావులు కదుపుతున్నారని సమాచారం.



## పిట్లంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజక వర్గం పిట్లం పట్టణం లోని రజక సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని మండల పరిషత్తు కార్యాలయం మందర రజక జాతి ఆణిముత్యం చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చాకలి అశోక్ రాజ్ మాట్లాడుతూ... రజకులు, %ంఎ ర్% బిసి లు ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఉద్యమంగా తీసుకొని చేసిన పోరాట ఫలితమే నేడు తెలంగాణలో ఐలమ్మ వర్ధంతి,జయంతి లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని డిమాండ్ చేయడం జరిగింది. ఆనాటి కాలంలో మాట్లాడే హక్కు కూడా లేని దొరల పాలనలో కొంగు నడుముకు చుట్టి కొడవలి చేత బట్టి దొరల అహంకారాన్ని కూకటి వేళ్లతో కదిలించి పేద కుటుంబాలకు లక్షల ఎకరాల భూమిని పంచి దున్నే టోనిదే భూమి రా అంటు నినాదంతో ప్రజల్లో చైతన్యం తీసుక వచ్చి భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత ఐలమ్మ అలాంటి త్యాగాన్ని గుండెల్లో నింపుకొని యువత ముందుకు సాగాలని కోరుతున్నాం. అదేవిధంగా ఐలమ్మ కుటుంబంలో ఒకరినీ ఎమ్మెల్యే అభ్యర్థి గా ప్రకటించాలి. రజకుల చిరకాల స్వప్నం అభివృద్ధిలో అట్టడుగులో వున్న రజక జాతిని %జా% జాబితాలో చేర్చి అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

ఈ కార్యక్రమంలో పిట్లం పట్టణ రజక సంఘం అధ్యక్షులు చాకలి బాలు, జుక్కల్ అధ్యక్షులు పెద్దలు చాకలి అంబదాస్ పిట్లం రజక సంఘం సభ్యులు సాయిలు మారుతి, సాయులు, పండరి, దుర్గయ్య, రవి, సిద్దు, ప్రవీణ్, జగన్, కరుణాకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ రజక సంఘం ఆధ్వంలో..

కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండలం రాంపూర్ (కలన్) గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి గ్రామ సర్పంచ్,గ్రామ రజక సంఘం సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ మందడి నారాయణరెడ్డి, గౌరారం గ్రామ సర్పంచ్ అనసూయ శంకర్, గౌరారం తాండ గ్రామ సర్పంచ్ రవి, రాంపూర్ గ్రామ రజక సంఘం సభ్యులు సాకలి శంకర్, సాకలి మైసయ్య, సాకలి బాలయ్య, సాకలి సాయిలు, సాకలి పెద్ద సాయిలు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి, అనంత్ రెడ్డి, బాల్ రెడ్డి, బసవరాజ్, గోవింద్ పాల్గొన్నారు.



# మహనీయులు దేశానికి ఆస్తి: మంత్రి గంగుల కమలాకర్

## కమ్యూనిటీ హాల్ నూతన భవనాలకు భూమిపూజ



కరీంనగర్ 10(వాయిస్ టుడే)మహనీయులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ లు ఏ కులానికో పరిమితమైన వారు కాదని, వారు ఈ దేశానికి ఆస్తి అని పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం నగరంలో మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. నగరంలోని అటవీ శాఖ అధికారి కార్యాలయ సమీపంలో ప్రభుత్వ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం 25వ డివిజన్ కిసాన్ నగర్ ప్రాంతంలోని వ్యవసాయ మార్కెట్ సమీపంలో స్థానిక కార్పొరేటర్ ఎడ్ల సరిత అశోక్, కార్పొరేటర్లు కంసాల శ్రీనివాస్, కుర్ర తిరుపతి లతో కలిసి 20లక్షల సాధారణ నిధులతో బాబు జగ్జీవన్ రామ్ నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి, పనులను ప్రారంభించారు. అనంతరం పలువురు దళిత సంఘ నాయకులకు మంత్రి గంగుల కమలాకర్ తన చేతుల మీదుగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..నా రాజకీయ జీవితంలో మహానుభావులైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ లు జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు హాజరు కాకుండా ఉండలేదన్నారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే సీఎం కేసీఆర్ దళితభందు పథకాన్ని చేపట్టారని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామన్నారు. కరీంనగర్ నగరంలోని ఇద్దరు మహనీయుల విగ్రహాల హైలాండ్ జంక్షన్ లను సుందరంగా తీర్చిదిద్దామన్నారు. దళిత జాతి కోసం నగరంలో ఒక ఎకరా స్థలంలో రూ.8కోట్ల నిధులతో అద్భుతమైన అంబేద్కర్ భవనాన్ని నిర్మాణం చేసినట్లు తెలిపారు. త్వరలోనే అందరి సమక్షంలో అంబేద్కర్ భవనాన్ని ప్రారంభం చేస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్ ప్రజలు మూడుసార్లు నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు వారి రుణం తీర్చుకునేలా నగరాన్ని అభివృద్ధి చేస్తున్నానని అన్నారు. బడుగు బలహీన వర్గాల్లో సంక్షేమం అభివృద్ధి పథకాలతో ఆనందం ఇలాగే కొనసాగాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన కొనసాగాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పని చేసేందుకు ఇంకా మా చేతులు బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రెడ్డి మధు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, 11 సెప్టెంబరు, 2023



## రిపేర్, రేనోవేషన్‌కు పనులను ప్రారంభించిన మంత్రి గంగుల

కరీంనగర్ 10(వాయిస్ టుడే)కరీంనగర్ లోని స్థానిక ఫారెస్ట్ ఆఫీస్ పక్కన డ్రైవర్ అసోసియేషన్ బిల్డింగ్ రిపేర్, రేనోవేషన్ కు రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కాన్సెటన్సీ డెవలప్మెంట్ ఫండ్ సీడీపీ నుంచి రూ.10లక్షలు ఇచ్చారు. ఈ సందర్భంగా రిపేరు, రేనోవేషన్ పనులను మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. అనంతరం మంత్రిని కరీంనగర్ జిల్లా డ్రైవర్స్ అసోసియేషన్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం సభ్యులు వారిని మర్యాద పూర్వకంగా శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ వై.సునీల్ రావు, డిప్యూటీ మేయర్ చల్లా హరిశంకర్ స్వరూప రాణి, టీఎన్జీవోల సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మంజీత్ సింగ్, డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటయ్య, టీఎన్జీవోల సంఘం జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రాగి శ్రీనివాస్, రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, జిల్లా నాయకులు రమేష్ గౌడ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి నరసింహ రెడ్డి, డ్రైవర్ సంఘం బాధ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## కోకా కోల కంపెనీ క్షేత్ర సందర్శన

కరీంనగర్ 10(వాయిస్ టుడే)స్థానిక కిమ్స్ డిగ్రీ, పీజీ కళాశాల ఫుడ్సైన్స్ విభాగంలోని డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులు శనివారం హైదరాబాద్ లోని హిందూస్తాన్ కోకా కోల బెవరేజెస్ కంపెనీని సందర్శించారని కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మెన్ పెరియాల సాకేత్ రామారావు తెలిపారు. ఈ పర్యటనలో విద్యార్థులు థమ్స్ అప్, మజా, ఫాంటా వివిధ రకాల శీతల పానీయాల తయారీని ప్రయోగ పూర్వకంగా ప్రత్యక్ష పద్ధతిలో నేర్చుకున్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మెన్ సాకేత్ రామారావు మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు విషయ పరిజ్ఞానం, క్షేత్ర పర్యటనలు అందించటంలో కిమ్స్ కళాశాలలు ఎల్లప్పుడూ ముందుంటాయని తెలిపారు. ఈ క్షేత్ర పర్యటన విజయవంతమైనందుకు విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు. తరగతి గది బోధననే కాకుండా ప్రయోగశాలలు, క్షేత్ర పర్యటనలు విద్యార్థుల మేధస్సు పెంపొందించటానికి ఎంతో అవసరమని కళాశాల ప్రిన్సిపాల్ బి.అర్జున్ రావు తెలిపారు. ఈ పర్యటనలో విభాగాధిపతి ఎన్.మహేష్, అధ్యాపకులు స్నేహ, దీపిక, సంపత్ కుమార్, మహేశ్వరి, ప్రణయ, విద్యార్థులు పాల్గొన్నారు.

## లచ్చపేట గ్రామానికి చెందిన సాజీద్ ప్రగతి ధర్మారం చెరువులో శవమై తేలాడు



దుబ్బాక వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 10: సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం లచ్చపేట గ్రామానికి చెందిన సాజిద్ అనే వ్యక్తి మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం చెరువులో శవమైతెలాడు సాజిద్ గురువారం తన బావ వద్దకు వెళ్లి అదే రోజు రాత్రి తిరిగి ప్రయాణం అయ్యాడు అర్ధరాత్రి అయినా లచ్చపేటకు రాకపోవడంతో చుట్టుప్రక్కల వారికి సమాచారం అందించి వెతికిన ఆచూకీ లభించలేదు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి వచ్చిందని స్థానికుడు చెప్తున్నారు అయితే ఆదివారం ప్రగతి ధర్మారం గ్రామ చెరువులో మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారాన్ని అందించారు ఆ వ్యక్తి దుబ్బాక మండలం లచ్చపేట గ్రామానికి చెందిన సాజీదుగా గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు చెప్పారు.

## గల్ఫ్ జేఏసి రామడుగు మండల కార్యవర్గం ఎన్నిక



రామడుగు, సెప్టెంబర్ 10( వాయిస్ టుడే): రామడుగు మండల కేంద్రంలో గల్ఫ్ జేఏసీ రామడుగు కార్యవర్గం ఎన్నిక జరిగిందని కరీంనగర్ గల్ఫ్ జేఏసీ జిల్లా అధ్యక్షులు చిలుముల రమేష్ తెలిపారు. రామడుగు మండల గల్ఫ్ జేఏసీ అధ్యక్షులుగా రామడుగు శేఖర్, ఉపాధ్యక్షులు అరెపల్లి కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి గజ్జెల నవీన్ కుమార్, సాంస్కృతిక కార్యదర్శి కలిగేటి పార్శారములు, కార్యవర్గ సభ్యులు అరెపల్లి ఆంజనేయులు, జెట్టిపెల్లి శ్రీనివాస్, రామడుగు పర్శరాములు ఎన్నుకున్నారు. గల్ఫ్ కార్మికుల సమస్యలకు పరిష్కారం దిశకు తమ వంతుగా ప్రయత్నం చేస్తామని కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు చిలుముల రమేష్ కు ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు గాదం బాలనర్సు మృతి

గంభీరావుపేట సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసల గూడెంకు చెందిన మాజీ ఎంపీటీసీ గాదం రేణుక భర్త గాదం బాలనర్సు ఆదివారం రోజు మరణించాడు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించడం జరిగింది. అందరికీ సుపరిచితంగా ఉన్న బాల నర్సు మరణించడం పట్ల పలువురు నాయకులు , కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు. మల్యాల రాజ్ వీర్, గంభీరావుపేట గ్రామపంచాయతీ వార్డు సభ్యులు రెడ్డిమల్ల రాజనర్సు, మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచులు అక్కపల్లి బాలయ్య, రాగిశెట్టి నారాయణ మాజీ ఎం.పీ.టీ.సీ ఎగదండి స్వామి, సంటి గంగారం, దోసల చంద్రం, బంగ్ల జగదీష్ , బరిగెల కిషన్, జీడి రమేష్ గాదం శంకర్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. గాదం బాలనర్సు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని పలువురు కోరారు.

# బీఆర్ఎస్‌తోనే యువతకు భవిత: మంత్రి గంగుల



కరీంనగర్ 10(వాయిస్ టుడే)బీజేపీ నుంచి బీఆర్ఎస్ లోకి వచ్చిన వారికి రాజకీయ భవిష్యత్తు నా బాధ్యత అని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. వారికి అండగా ఉండడంతో పాటు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఆదివారం స్థానిక గోపికృష్ణ ఫంక్షన్ హాల్లో బీజేపీ, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంథేన కిరణ్ ఆధ్వర్యంలో గోస్కుల మహేష్, పరాంకుశం త్రినాధ్, శీలం అజయ్, చిగుర్ల అజయ్, పెట్టెం సుధాకర్, ప్రకాష్ ఆచార్య, బూర్ల హేమంత్, ప్రసన్న కృష్ణ, రాజు, శ్యామ్ లతో పాటు 300 మంది హిందూ వాహిని, బీజేవైఎం లకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి గంగుల కమలాకర్ గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ ను బీజేపీలో చేరిన మంథెన కిరణ్ బృందం భారీ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. మీరు నా కోసం ఐదు నెలల పాటు కష్టపడితే నేను 5 సంవత్సరాల పాటు మిమ్మల్ని కడుపులో పెట్టుకుని చూసుకుంటానని హామీ ఇచ్చారు. మరోసారి నా చేతులను బలోపేతం చేస్తే రెట్టించిన ఉత్సాహంతో పని చేసి కరీంనగరాన్ని మరింత గొప్పగా తీర్చిదిద్దుతానన్నారు. బీజేపీ నుంచి బీఆర్ఎస్ లకి వచ్చిన కార్యకర్తల రాజకీయ భవిష్యత్తు, వారి భద్రత నా బాధ్యతేనన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ యాదగిరి సునీల్ రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, గ్రంథాలయ చైర్మెన్ పొన్నం అనిల్, మార్కెట్ కమిటీ చైర్మెన్ రెడ్డవేణి మధు, కార్పొరేటర్లు గందె మాధవి మహేష్, వాల, రమణారావు, దిండిగాల మహేష్, ఐలేందర్ యాదవ్, బండారి వేణు, గంట శ్రీనివాస్ పాల్గొన్నారు.



## పంచాయతీరాజ్ చీఫ్ ఇంజినీర్ కార్యాలయం ప్రారంభించిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్: పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం పునర్వ్యవస్థీకరణలో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నెలకొల్పిన చీఫ్ ఇంజనీర్ కార్యాలయాన్ని ఆదివారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విఠల్రావు అదనపు కలెక్టర్ చిత్రా మిశ్రా పోలీస్ కమిషనర్ కే సత్యనారాయణ తదితరులు ప్రారంభోత్సవ సంరంభంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. మారుమూల గ్రామీణ ప్రాంతాలకు మరింత మెరుగైన రోడ్లు కల్వర్టులు వంటి వసతులు అందుబాటులోకి రావాలని సంకల్పంతో ప్రభుత్వం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగాన్ని పునర్వ్యవస్థీకరించడం జరిగిందన్నారు. ఈ పునర్వ్యవస్థీకరణ ఫలితంగా కొత్తగా మరిన్ని పోస్టులు నెలకొల్పబడ్డాయని అన్నారు. ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు చొరవ చూపాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు మంత్రి హితవు పలికారు. స్థానికంగా చీఫ్ ఇంజనీర్ కార్యాలయం ఏర్పాటు కావడం వల్ల వివిధ పనుల కోసం హైదరాబాదుకు వెళ్లే అవసరం లేకుండా స్థానికంగానే సకాలంలో వేగంగా పనులు జరిగేందుకు ఆస్కారం ఏర్పడిందన్నారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ గా బాధ్యతలు స్వీకరించిన జి.సీతారాములు కు, ఇతర అధికారులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు భావన్నా, ప్రభాకర్, రాజేశ్వర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్ 10(వాయిస్ టుడే) సుల్తానాబాద్ మండలం గర్రేపల్లీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెడ్ పి హెచ్ ఎస్ పంతొమ్మిది వందల తొంభై ఐదు పంతొమ్మిది వందల తొంభై ఆరు పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా విద్యార్థులు తాము విద్యా బుద్ధులు నేర్చుకున్న పాఠశాల కి ఏదో కొంత చేయాలని సంకల్పం తో ఇరవై ఐదు వేల రూపాయల విలువగల సి సి కెమెరాలు ఫిట్టింగ్ చేయించి ఆదివారం ప్రారంభం చేయడం జరిగింది..ఇందులో పాల్గొన్న విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు నర్సయ్య, సత్తయ్య, మల్లా రెడ్డి, విఠల్, లింగయ్య,లను ఘనంగా సత్కరించడం జరిగినది, ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్తిని విద్యార్థులు , జ్యోత్స్న,మంగ, శైలజ,వందన, అజ్మత,శారద,వేణు,శ్రీను, హరీష్,అమర్, శ్రీధర్,రవి, సంపత్, కరుణాకర్, కొమురయ్య, స్వామి, పలువురు మాట్లాడుతూ మేమందరం ఈ స్థానం లో వుండడానికి పాఠశాల ఉపాధ్యాయులు కారణమని అన్నారు, ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీసీలందరికీ బీసీ బందు ఇవ్వాలని హబ్సిపూర్ జాతీయ రహదారిపై ఎమ్మెల్యే రఘునందన్ రావు ధర్నా



దుబ్బాక (వాయిస్ టుడే) సెప్టెంబర్ 10, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని హబ్సిపూర్ జాతీయ రహదారిపై ఎమ్మెల్యే రఘునందన్ రావు ధర్నా నిర్వహించారు బీసీ బందు పథకానికి బీసీలందరికీ ఇచ్చేదాకా బిజెపి ఆధ్వర్యంలో మా పోరాటం కాదని ఎమ్మెల్యే రఘునందన్ రావు స్పష్టం చేశారు బిజెపి ధర్నాను ఫేక్ చేస్తామనుకుంటే మాత్రం తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు హబ్సిపూర్ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రఘునందన్ రావు ధర్నాకు దిగారు బీసీ లంఅదరికీ బీసీ బందు ఇవ్వాలని డిమాండ్ చేశారు కొత్తగా వచ్చిన భూంపల్లి మిరుదొడ్డి SI లు పోలీసులు మాపై ఉషారు చూపిస్తామని మీ హద్దు దాటి ప్రవర్తిస్తే సహించబోమని మేము ఏమిటో మీకు చూపిస్తామని హెచ్చరించారు మీ కేసులకు భయపడేది లేదని కేసులు ఎలా పెట్టాలో మాకు కూడా తెలుసు అన్నారు మంత్రుల కారు డోరు తీసే SI, CIలకు భయపడేది లేదని అన్నారు ఎన్నికలు వచ్చాయని సిద్దిపేటలో మత్స్యకారులకు ఐడి కార్డులు ఇచ్చాడు కాదు మల్లన్న సాగర్ ప్రాజెక్టులో చేపల పెంపకానికి మత్స్యకారులకు అవకాశం ఇవ్వాలని ఎన్నోసార్లు అడిగినా ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు సామరసంగా మా ధర్నా ముగిస్తాం అనుకున్నాం కానీ పోలీసుల అత్యుత్సాహం వలన ఈరోజు మా ధర్నాను కొనసాగిస్తామని స్పష్టం చేశారు అవసరమైతే ఈరోజు ఇక్కడే వంట వార్పులు కూడా చేపడతామని ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు.



## దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

దుబ్బాక (వాయిస్ టుడే) ప్రతినిధి సెప్టెంబర్ 10: సిద్దిపేట జిల్లా అక్బర్ పెట్ భూంపల్లి మండల కేంద్రంలోని రుద్రారం గ్రామంలో ఇటీవల ఊస చంద్రయ్య కుమారుడు చనిపోయిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాల మేరకు అందజేసిన ఈ కార్యక్రమంలో అక్బర్ పేట్ భూంపల్లి మండల ఉపాధ్యక్షుడు గజబింకర్ అశోక్ దుబ్బాక నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ గాజుల రమేష్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు పల్లె అనిల్, తాళ్లపల్లి గ్రామ అధ్యక్షుడు వేల్పుల యాదగిరి, ముదిరాజ్ జనరల్ సెక్రెటరీ మండల నర్సింలు, జిల్లా సీనియర్ నాయకులు రెడ్డిపల్లి యాదవ రెడ్డి, గ్రామ యూత్ అధ్యక్షుడు కుమార్, నవీన్ గౌడ్, బద్రి, రామస్వామి, రవీంద్ర ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్ 10(వాయిస్ టుడే) సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని చాకలి ఐలమ్మ ముప్పై ఎనిమిదవ వర్ధంతి వేడుకలను రజకసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, పోస్టాఫీస్ ఎదురుగా గల చాకలి ఐలమ్మ విగ్రహానికి రజకసంఘం మండలాధ్యక్షులు నిట్టూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రజకసంఘం నాయకులు, పురప్రముఖులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సేవలను. సాయుధ పోరాటంలో ఆమె చేసిన సేవలను కొనియాడారు. చాకలి ఐలమ్మ అసలు పేరు చిట్యాల ఐలమ్మ సద్దుల బతుకమ్మ పండుగ రోజున తెలంగాణ జిల్లా అప్పటి ఆంధ్రప్రదేశ్ వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం, కిష్టాపురం గ్రామం లో జన్మించిందన్నారు.ఎన్నో సాయుధపోరాటాలలో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో చురుకుగా పనిచేసి ఎన్నో ఎదురుదెబ్బలను ఎదుర్కొందన్నారు. అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా దొరా అని ఉత్పత్తి కులాల బీసీ కులాల చేత పిలిపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారన్నారు. దాదాపు తొంభై సంవత్సరాల ప్రాయంలో వరంగల్ జిల్లా పాలకుర్తి గ్రామంలో తన తుదిశ్వాస విడిచినట్లు పేర్కొన్నారు. చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉధ్యమకారిణి వీరవనిత, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక అధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధ్కైర్యశాలి అన్నారు, తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఆమె ను ఈ సందర్భంగా జ్ఞప్తికి తెచ్చుకోవడం ప్రస్తుత యువత స్త్రీలకు, భావితరాలకు దిక్సూచిగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా బీఆర్ఎస్ నాయకులు పారుపల్లి గుణపతి, వేగోలం అబ్బయ్యగౌడ్, ముత్యం రమేష్, రజకసంఘం నాయకులు నిట్టూరి శ్రీనివాస్, మండలాధ్యక్షులు, పట్టణాధ్యక్షులు, నిట్టూరి మైసయ్య, నిట్టూరి అంజయ్య, కొత్తకొండ శ్రీనివాస్, నిట్టూరి ఆనంద్, మైలారం మధురయ్య, తోటపల్లి సంతోష్, చాతల శివ, దీపక్, శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహితమైన మట్టి విగ్రహాలతో వినాయక చవితి పండుగ ఘనంగా జరుపుకోవాలి

## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



భువనగిరి,(వాయిస్ టుడే ప్రతినిధి):– పర్యావరణహితమైన మట్టి విగ్రహాలతో వినాయక చవితి పండుగ జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో కోరారు. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రహాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయని, మట్టితో చేసిన గణపతి విగ్రహాలను వాడడం వల్ల పర్యావరణహితంగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర హైకోర్టు, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కూడా గణేష్ చతుర్ధి పండుగకు మట్టి వినాయక విగ్రహాలను వాడాలని సూచించడం జరిగిందని, అందులో భాగంగా జిల్లాల్లో మట్టి గణపతి విగ్రహాల వాడకం కొరకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, అందులో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థలలో ఉన్న విద్యార్థులకు "ఈకో ఫ్రెండ్లీ క్విజ్ (గణేష్ ఫెస్టివల్)" పోటీలు ఏర్పాటు చేస్తున్నామని, విద్యా సంస్థలు తమ విద్యార్థులను ఈ పోటీలో పాల్గొనేలలా చేయాలని తెలిపారు. ఈ పోటీలో పాల్గొనుటకు http:// tspcbquiz. glensserver.com/ #/survey-registration అనే లింకు ద్వారా విద్యార్థుల యొక్క పేరు, ఈమెయిల్, ఫోన్ నెంబరు, జిల్లా,విద్యార్థి కేటగిరీగా సెలెక్ట్ చేసుకుని రిజిస్టర్ అయితే ఇచ్చిన ఫోన్ నంబరుకు ఒక ఓటిపి వస్తుందని, ఆ ఓటీపీ ఎంటర్ చేయడం ద్వారా ఈ క్విజ్లో పాల్గొనవచ్చని, క్విజ్ లో పాల్గొన్న విద్యార్థులకు రిజిస్టర్ చేసుకున్న ఈ మెయిల్ కు సర్టిఫికెట్ వస్తుందని తెలిపారు. అలాగే ఈ క్విజ్ పోటీలో మంచి ప్రతిభ చూపిన విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ. 10,000, రెండవ బహుమతిగా రూ. 5,000, మరియు మూడవ బహుమతిగా రూ. 3000 బహుమతులు పొందే అవకాశం ఉన్నదనితెలిపారు. విద్యార్థులందరూ ఈ పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొని బహుమతులు పొందే అవకాశంతో పాటు మట్టి గణపతి విగ్రహాల వాడకం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని సూచించారు. అలాగే మట్టి గణపతి విగ్రహాలను వాడే మండపాల యొక్క ఫోటోలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వెబ్సైట్లో అప్లోడ్ చేసి పోటీల్లో పాల్గొనవచ్చని, జిల్లాల వారీగా గల ఉత్తమ మట్టి గణపతి యొక్క మండపానికి పదివేల రూపాయల బహుమతి వచ్చే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ అట్టి ప్రకటనలో తెలిపారు.



## బీర్ల ఐలయ్య చేస్తున్న అభివృద్ధి పథకాలను చూసి స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లోకి చేరికల పర్వం

భువనగిరి: ఆత్మకూరు మండలం రహీంఖన్ పెట్ గ్రామ ఉపసర్పంచ్ కర్రె పరమేష్ బిఅరెస్ పార్టీ కి రాజీనామా చేసి టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బీర్ల ఐలయ్య సమక్షంలో యాదగిరిగుట్ట లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ లోకి చేరారు. ఉపసర్పంచ్ కర్రె పరమేష్ తో పాటు సుమారు30మంది కాంగ్రెస్ లోకి చేరారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. విరితో పాటు గ్రామంలోని లేవన్ స్టార్ యువకులు,యాంగ్ స్టార్ యువకులు సుమారు 100మంది బీర్ల ఐలయ్య చేస్తున్న సేవ కార్యక్రమాలను చూసి పార్టీలకు అతీతంగా మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి,ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం,వైస్ ఎంపీపీ పద్మ పాపయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధులు పాల్గొన్నారు.



## భూమికోసం,భుక్తి కోసం "వెట్టిచాకిరి విముక్తికోసం పోరాడిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ

### ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

భువనగిరి, (వాయిస్ టుడే ప్రతినిధి):– "పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకనిక "మన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో వీర వనితల పనిచేసి తెలంగాణ హక్కుల సాధన కోసం కృషిచేసిన మహానీయురాలు చాకలి ఐలమ్మ అని ఆమె కొనియాడారు. నేడు తెలంగాణ ప్రజలంతా కూడా భూమికోసం భుక్తి కోసం ప్రాణాలను చాకలి ఐలమ్మ అడుగుజాడల్లో నడిచి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పార్టీ కార్యకర్తలు,నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## భూమి,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ

### – జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



భువనగిరి,(వాయిస్ టుడే ప్రతిది):– భూమి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన సాయిధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రాణాలను కూడా లెక్కచేయకుండా తెలంగాణ సాయుధ పోరాటంలో వీరనారి ఐలమ్మ చూపిన తెగువ, ధైర్యసాహసాలు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్,వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు ఏశాల అశోక్, కడారి వెంకటేష్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ అధికారం మనదే..సంక్షేమం, అభివృద్ధికికి చిరునామా.. నేటి తెలంగాణ

### ఎన్ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



భువనగిరి,(వాయిస్ టుడే ప్రతినిధి):– రానున్న ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఎన్ డి సి సి బి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో ఆలేరు మండలం బైరాం నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కురుమ సంఘం యువకులు శర్బనాపురం గ్రామం చెందిన సిపిఎం యువకులు భారీ సంఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారందరికీ పార్టీ కండువాలు కప్పి మహేందర్రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు రూపొందించారన్నారు. వ్యవసాయాన్ని ఒక పండుగలుగా మార్చారన్నారు. ఉచితంగా గొర్రెలను పంపిణీ చేసి.. గొల్ల కురుమల సంక్షేమానికి కృషి చేశారన్నారు. మాంసం ఉత్పత్తిలోనూ తెలంగాణ నంబర్ వన్ గా ఉందన్నారు. పార్టీలో కొత్త, పాత లేకుండా అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. పాల సంఘం మాజీ చైర్మన్ గవ్వల ప్రభాకర్, టెంపుల్ వ్యవస్థాపక అధ్యక్షులు నంద సంతోష్ కుమార్, కురుమ సంఘం అధ్యక్షుడు గవ్వల గణేష్, మాజీ అధ్యక్షుడు గవ్వల యాదగిరి, కార్యదర్శి నంద శ్రీను, విద్యా కమిటీ మాజీ చైర్మన్ దూడ శ్రీను, నంద నర్సింహులు, నంద సిద్దులు, నంద శ్రీశైలం, దూడల శ్రీరాములు, వగ్గు లవకుమార్, డీవైఎఫ్ఐ కార్యదర్శి ఏదూ సాయి, ఏదు నవీన్, ప్రశాంత్, మల్లేష్, వెంకటేష్, మహేష్, సూర్య కిరణ్ తదితరులతోపాటు 200 మంది చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్ పిఎసిఎస్ చైర్మన్ మొగలిగాని మల్లేష్ గౌడ్, పార్టీ కోశాధికారి మహేందర్, సీనియర్ నేత ఎం ప్రవీణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు అంగడి బిక్షపతి, వార్డు సభ్యుడు బోద విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ పడే కేసులను పరిష్కరించుకోవటానికి లోక్ అదాలత్‌లు

## యదాద్రి–భువనగిరి అధ్యక్షులు,జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. మారుతి దేవి




భువనగిరి,(వాయిస్ టుడే ప్రతినిధి):– జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ , యదాద్రి–భువనగిరి అధ్యక్షులు,జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. మారుతి దేవి ,కార్యదర్శి .కె. మురళీమోహన్ వారి పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా భువనగిరి,ఆలేరు,రామన్నపేట్ మరియు చౌటుప్పల్ కోర్టుల పరిధిలులలో జాతీయ లోక్ అదాలత్ లు నిర్వహించారు. ఇట్టి జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు,జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె మారుతి దేవి కోర్టు ఆవరణలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె దశరధ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ డి నాగేశ్వరరావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత., స్పెషల్ మెజిస్ట్రేట్ జావిద్, యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీసు వి. రవికుమార్ , ట్రాఫిక్ ఎ. సి. పి ప్రభాకర్ రెడ్డి, పి. పి. సత్యనారాయణ, ఎపిపి సౌజన్య, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య, కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, న్యాయవాదులు లోక్ అదాలత్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యాక్రమములో సంస్థ అధ్యక్షులు ఇంచార్జి ప్రధాన జిల్లా న్యాయమూర్తి కె. మారుతి దేవి మాట్లాడుతూ కక్షిదారులు తమ యొక్క కేసులను త్వరితగతిలో పరిష్కరించుకొనుటకు లోక్ అదాలత్ వ్యవస్థ న్యాయ సేవా అధికార సంస్థ చట్టంలో రూపొందించబడి ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువలో అయ్యాయని,చిన్న తగాదాలతో కుటుంబం విచ్ఛిన్నం చేసుకోవటమే కాకుండా ఆర్థికంగా, సామాజికంగా క్రుంగి పోగూడదని తెలిపారు. అదనపు డి.సి.పి. రవికుమార్ మాట్లాడుతూ రాజీ పడదగు కేసులను పరిష్కరించుకోవటానికి లోక్ అదాలత్ వెసులుబాటు కల్పించిందని, కానీ తిరిగి నేరాలు చేయకూడదని, నేర ప్రవృత్తిని విడనాడాలని తెలిపారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య మాట్లాడుతూ సమాజంలో కలతలు లేకుండా చట్ట ప్రకారం ప్రజలు నడవాలని,లోక్ అదాలత్ నకు న్యాయవాదులు పూర్తి సహకారం అందచేస్తున్నారని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లలో జిల్లావ్యాప్తంగా 42 సివిల్ కేసులు, 4173 క్రిమినల్ కేసులను మొత్తంగా 4218 కేసులను పరిష్కరించడం జరిగింది అంతేకాకుండా ఎస్.బి.ఐ. మరియు బిఎస్ఎన్ఎల్ వారి బకాయి పడ్డ బిల్లులకు సంబంధించి ఒకే దఫాలో పరిష్కరించుకొనుటకై .ప్రీ లిటిగేషన్ 36 కేసులను మరియు 1070 ఇతర కేసులను మొత్తంగా 5324 కేసులను పరిష్కరించటం జరిగిందని తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో ఆస్థి బాగాల పంపిణికి చెందిన పాత కేసులు పరిష్కరించటం జరిగిందని న్యాయమూర్తులు తెలిపారు.



## హుస్నాబాద్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థిత్వానికి అడ్వకేట్ సాయిని మల్లేశం దరఖాస్తు

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 10( వాయిస్ టుడే): హుస్నాబాద్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థిత్వానికి అడ్వకేట్ సాయిని మల్లేశం దరఖాస్తు చేసుకున్నారు. సాయిని మల్లేశం కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం ఖాసిం పేట గ్రామంలో మధ్యతరగతి కుటుంబంలో జన్మించి భారతీయ జనతా పార్టీలో సామాన్య కార్యకర్తగా ప్రస్తానాన్ని ప్రారంభించి, గత 30 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ సిద్ధాంతం కోసం,నమ్మిన జెండా కోసం వివిధ హోదాల్లో పనిచేసి ,భారతీయ జనతా పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేయడానికి నిరంతరం శ్రమిస్తున్నారు. సాయిని మల్లేశం న్యాయవాదిగా అందరికీ సుపరిచితులు. మూడు పర్యాయాలు హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేసి,పేద ప్రజలకు ఉచిత న్యాయ సేవను అందిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో న్యాయవాదిగా ముఖ్యపాత్ర ను పోషించారు .గౌరవెల్లి ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఉచిత న్యాయ సలహాలను, సేవలందించి వారి మేలు కోసం తగిన కృషి చేశారు. రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ కరినగర్ జిల్లాలో ముఖ్య బాధ్యతలు నిర్వహించి వందలాది కార్యకర్తలను సంఘ్ లో సుశిక్షితులైన కార్యకర్తలుగా తీర్చిదిద్దారు. ప్రస్తుతం కరీంనగర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న సాయిని మల్లేశం హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిత్వానికి అవకాశం కల్పించాలని హైదరాబాద్లోని బిజెపి ప్రధాన కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు.



## మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రిమాండ్ అక్రమం

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 10( వాయిస్ టుడే): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఏసీబీ కోర్టు 14 రోజులు రిమాండ్ విధించడాన్ని నిరసిస్తూ కరీంనగర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కళ్యాణపు ఆగయ్య ఆధ్వర్యంలో కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగయ్య మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగడం ఏమాత్రం ఆమోద యోగ్యం కాదు అని, ఎలాంటి ఆధారాలు లేకుండా నిరాధార ఆరోపణలతో సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ను అరెస్ట్ చేయడం పిరికి చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తీగుట్ల రమేష్ కుమార్, ఉపాధ్యక్షులు రాజేశం, అధికార ప్రతినిధి రామకృష్ణారెడ్డి సీనియర్ నాయకులు వృద్ధా శ్రీనివాస్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సెల్ అధ్యక్షులు బీసీ సెల్ అధ్యక్షులు తాటికొండ శేఖర్, పార్లమెంటు కార్యదర్శి కుమార్, నగర ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు లక్ష్మణరావు, మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



## తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ

### నవాబుపేటలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

చిగురుమామిడి (వాయిస్ టుడే): తెలంగాణ సాయుధ పోరాట వీరవనీత, తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి,మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన దీరవనిత చాకలి ఐలమ్మ అని రజక సంఘం అధ్యక్షుడు వరికోలు సంతోష్ తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని శ్రీమాడెలయ్య సీతాలు రజక సంఘము ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు వరుకోలు సంతోష్ కుమార్ మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం,దోపిడీ,పీడన నుంచి విముక్తి కోసం జరిగిన ఆనాటి సాయుధా రైతంగా పోరాటంలో దొరల గాడిలాను ఐలమ్మ గండగలడించిందని గుర్తు చేశారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిదని,ఐలమ్మ వారసులుగా ఉండటం చాలా గర్వకారణంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘము జిల్లా నాయకులు కంది నాగరాజు,అంబేద్కర్ సంఘము నాయకులు బోయిని అదిమల్లయ్య,బిర్ఎస్ మండల నాయకులు బోయిని మనోజ్ కుమార్,బీజేపీ మండల నాయకులు గుల్ల సాయి కృష్ణ,పిల్లి శ్రీకాంత్,బొల్లి రమేష్,ఎన్నం నీరజ్, బొల్లి రమేష్,బొడ్డు శ్రీనివాస్,వరుకొలు తిరుపతి, వరుకొలు కొమురయ్య, వరుకొలు ఐలయ్య,వరుకొలు పోచయ్య, వరుకొలు కనుకయ్య, వరికోలు రవీందర్ పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతిది):–చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ప్రజల తెగువను,పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన ఐలమ్మ ఆశయాలను నేరవేర్చలని,వారి బాటలో నడవాలని బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,అఖిలపక్షం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం, 11 సెప్టెంబరు, 2023



# ఫాంటసీ జర్నీ షురూ

మెగాస్టార్ చిరంజీవి నటించిన సోషియో ఫాంటసీ సినిమాలు యముడికి మొగుడు, జగదేకవీరుడు అతిలోకసుందరి, అంజి.. ఈ మూడు అభిమానుల్ని అలరించిన సినిమాలే. త్వరలో ఆయన నుంచి నాలుగో ఫాంటసీ సినిమా రానుంది. పంచభూతాల నేపథ్యంలో సాగే కథాంశంతో ఈ సినిమా ఉంటుందని చిరంజీవి పుట్టినరోజున విడుదల చేసిన పోస్టర్ ద్వారా దర్శకుడు వశిష్ట చెప్పకనే చెప్పాడు. ఈ సినిమాకు సంబంధించిన ప్రీప్రొడక్షన్ పనులకు దర్శకుడు శ్రీకారం చుట్టాడు. 'త్వరలో మీ అందరినీ సినిమాటిక్ అడ్వెంచర్‌కు తీసుకెళ్లేందుకు మేం సిద్ధంగా ఉన్నాం' అంటూ ట్విటర్‌లో పేర్కొన్నారు దర్శకుడు వశిష్ఠ. చిరంజీవి 157వ సినిమాగా భారీ వ్యయంతో తెరకెక్కనున్న ఈ ఫాంటసీ అడ్వెంచరస్ మూవీని యూవీ క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్, విక్రమ్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కెమెరా: చోటా కె.నాయుడు.

# ఆర్ఆర్ఆర్‌పై బ్రెజిల్ అధ్యక్షుని ప్రశంస



తెలుగుసినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన సినిమా 'ఆర్ఆర్ఆర్'. ఈ సినిమాతో రాజమౌళి, తారక్, రామ్‌చరణ్‌లు గ్లోబల్ స్టార్స్‌గా మారిపోయారు. ఆస్కార్, గోల్డెన్‌గ్లోబ్ అవార్డులతోపాటు జాతీయ అవార్డుల్లో కూడా సత్తా చాటింది 'ఆర్ఆర్ఆర్'. వసూళ్ల పరంగా కూడా దేశంలోనే థర్డ్ బెస్ట్ మూవీగా నిలిచింది. ఇదిలావుంటే.. బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలడసిల్వ ఇటీవల 'ఆర్ఆర్ఆర్' సినిమాను చూసి ప్రశంసల వర్షం కురిపించారు. ఆయన మాట్లాడుతూ–"ఆనాటి బ్రిటీష్ నిరంకుశత్వంపై ఘాటైన విమర్శలే చేసినా, అర్థవంతంగా చూపించారు దర్శకుడు. అద్భుతమైన సన్నివేశాలు, అబ్బురపరిచే డ్యాన్సులు మూడు గంటలు ఎంజాయ్ చేశాను" అంటూ చిత్ర యూనిట్‌ని ప్రశంసించారు. కాగా, 'ఆర్ఆర్ఆర్' టీమ్ కూడా లూయిజ్ ప్రశంసకు ధన్యవాదాలు తెలుపుతూ ఓ వీడియోను ట్విటర్ ద్వారా షేర్ చేసింది. 'ఆర్ఆర్ఆర్'పై బ్రెజిల్ అధ్యక్షుని ప్రశంస ప్రస్తుతం మీడియాలో చర్చనీయాంశమైంది.

# శ్రీలంకలో సైంధవ్



వెంకటేశ్ 75వ సినిమా 'సైంధవ్'. శైలేష్ కొలను దర్శకత్వంలో వెంకట్ బోయినపల్లి నిర్మిస్తున్న ఈ సినిమా కొత్త షెడ్యూల్ ఆదివారం శ్రీలంకలో మొదలైంది. ఈ షెడ్యూల్‌లో కీలకమైన టాకీతోపాటు కొన్ని భారీ యాక్షన్ సన్నివేశాలు కూడా చిత్రీకరించనున్నామనీ, అలాగే ఓ పాటకు సంబంధించిన మాంటేజ్‌లు కూడా చిత్రీకరించడం జరుగుతుందని, వెంకటేశ్‌తోపాటు సినిమాలోని ముఖ్యతారాగణం మొత్తం ఈ షెడ్యూల్‌లో పాల్గొంటారని దర్శకుడు తెలిపారు. నవాజుద్దీన్ సిద్ధిఖీ, ఆర్య, శ్రద్ధా శ్రీనాథ్, రుహానీశర్మ, ఆండ్రియా జెరెమియా, సారా, జయప్రకాష్ తదితరుల నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సంతోష్ నారాయణ్, కెమెరా: ఎస్.మణికందన్, ఎడిటర్: గ్యారీ బిహేచ్, నిర్మాణం: నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్.

# సారీ..ఆ సిరీస్ చేయలేను!

మెగా కోడలు అనేది చాలా బరువైన బాధ్యత. ఏం చేసినా అభిమానులను దృష్టిలో పెట్టుకొని చేయాలి. ఇంతకు ముందులా ఉంటే కుదరదు. లావణ్యాత్రిపాఠి ఈ విషయంలో ప్రస్తుతం ఆచితూచి అడుగులేస్తున్నారు. వరుణ్‌తేజ్, లావణ్యల నిశ్చితార్థం ఇటీవల జరిగిన విషయం తెలిసిందే. ఈ కారణంగా ఆమె సినిమాలు కూడా తగ్గించుకున్నారు. ప్రస్తుతం తమిళ్‌లో ఓ సినిమా మినహా ఆమె చేతిలో సినిమాల్లేవు. అయితే కొన్ని నెలల క్రితం కథ నచ్చటంతో ఆమె ఓ వెబ్ సిరీస్‌కి ఓకే చెప్పారు. 'స్కైలాబ్' అనే సినిమాకు దర్శకత్వం వహించిన విశ్వక్ ఖండేరావ్ దర్శకుడు. కథ రీత్యా ఇందులో కథానాయిక పాత్ర కాస్తంత బోల్డ్‌గా ఉంటుందని తెలిసింది. పైగా ఇంటిమేట్ సన్నివేశాల్లో కూడా నటించాల్సి ఉంటుందట. అందుకే ఆ వెబ్‌సిరీస్ దర్శక, నిర్మాతలను పిలిపించి మరొక హీరోయిన్‌ని చూసుకోమని చెప్పేశారట లావణ్య. నిశ్చితార్థం అయిన తర్వాత ఇక నేను కొణిదలవారి కోడల్ని. ఇలాంటి కథల్లో నటించడం సబబుకాదని వారికి చెప్పి పంపించేశారట. ఈ విషయం తెలిసిన వారంతా లావణ్య నిర్ణయాన్ని అభినందిస్తున్నారు.



# భక్త కన్నప్పలో శివుడుగా?



దూర్జటి విరచిత 'శ్రీకాళహస్తీశ్వర మహత్యం' కావ్యం ఆధారంగా మంచు విష్ణు నిర్మిస్తున్న చిత్రం 'భక్త కన్నప్ప'. మంచు విష్ణు టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకుడు. ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు ఇటీవల కాళహస్తిలో జరిగిన విషయం తెలిసిందే. ఆ సందర్భంలోనే ఈ ప్రాజెక్ట్‌లో కొంతమంది స్టార్లు కూడా భాగం కానున్నారని మంచు విష్ణు తెలిపారు. తాజాగా ఈ సినిమాకు చెందిన ఓ క్రేజీ అప్‌డేట్ వెలువడింది. ఈ చిత్రంలో అగ్ర హీరో ప్రభాస్ ఓ కీలక పాత్రలో నటించబోతున్నారు. ఈ విషయాన్ని మంచు విష్ణు అధికారికంగా వెల్లడించారు. కన్నప్ప శివభక్తుడన్న విషయం తెలిసిందే. ఈ కథలో శివుడి పాత్ర కీలకం. ఆ పాత్రలో పరమశివుడిగా ప్రభాస్ నటిస్తున్నట్టు సమాచారం. వ్యక్తిగత సోషల్‌మీడియా అకౌంట్‌లో మంచు విష్ణు 'హరహర మహాదేవ్' అంటూ పోస్ట్ చేయడంతో ఈ వార్తకు మరింత బలం చేకూరినట్లయింది. ఈ సినిమాలో బాలీవుడ్ తారలు కూడా భాగం కాబోతున్నారని సమాచారం. ఈ చిత్రాన్ని న్యూజిలాండ్‌లో తెరకెక్కిస్తామని మంచు విష్ణు గతంలో ప్రకటించారు. ఈ మేరకు అక్కడ భారీ సెట్స్‌తో ఏర్పాట్లు చేస్తున్నారు.

# చలం 'సుశీల' ఆధారంగా..

నరసింహానంది దర్శకత్వంలో భీమవరం టాకీస్ పతాకంపై రూపొందిస్తున్న 'సిగ్గు' చిత్రం ఆదివారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి జేడీ లక్ష్మీనారాయణ క్లాప్‌నివ్వగా, కె.విజయేంద్రప్రసాద్ కెమెరా స్విఛాన్ చేశారు. వి.వి.వినాయక్ గౌరవ దర్శకత్వం వహించారు. దర్శకుడు నరసింహానంది చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'చలంగారి సుశీల నవల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నాం. ప్రస్తుతం నటీనటుల ఎంపిక జరుగుతున్నది. పూర్తి వివరాలను త్వరలో ప్రకటిస్తాం' అన్నారు. సామాజిక స్పృహను రేకెత్తించే సినిమా ఇదని నిర్మాత రామసత్యనారాయణ తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: అబ్బూరి ఉష, సంగీతం: సుక్కు, రచన–దర్శకత్వం: నరసింహానంది.



# నేటి మహిళ కథ

కమల్ కామరాజు, అపర్ణాదేవి జంటగా నటిస్తున్న చిత్రం 'సోదర సోదరీమణులారా..'. రఘుపతి రెడ్డి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. విజయ్‌కుమార్ పైండ్ల నిర్మాత. ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకురానుంది. ఆదివారం థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ 'భావోద్వేగభరితంగా సాగే కుటుంబ కథా చిత్రమిది. స్త్రీ సమస్యలను చర్చిస్తుంది. సమాజంలోని వాస్తవికతను ప్రతిబింబిస్తూ కథ సాగుతుంది' అన్నారు. కాలకేయ ప్రభాకర్, పృథ్వీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: మోహన్ చారి, సంగీతం: వర్ధన్, రచన–దర్శకత్వం: రఘుపతి రెడ్డి గుండా.



# కొత్త దారిలో పయనం

ఇద్దరమ్మాయిలతో, సరైనోడు, వాల్తేరు వీరయ్య వంటి చిత్రాల ద్వారా తెలుగులో మంచి గుర్తింపును సంపాదించుకుంది కథానాయిక కేథరిన్ ట్రెసా. ప్రస్తుతం ఈ భామ సందీప్‌మాధవ్‌తో కలిసి ఓ సినిమాలో నటిస్తున్నది. కేసీఆర్ ఫిల్మ్స్, శ్రీమహా విష్ణువు మూవీస్ పతాకంపై దావులూరి జగదీష్, పల్లి కేశవరావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి అశోక్‌తేజ దర్శకుడు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. ఈ సందర్భంగా ఆదివారం సినిమా సెట్‌లో కేథరిన్ ట్రెసా జన్మదిన వేడుకలు జరిగాయి. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని, త్వరలో టైటిల్‌ను ప్రకటిస్తామని దర్శకుడు తెలిపారు. కేథరిన్ ట్రెసా మాట్లాడుతూ 'నా కెరీర్‌లో ఇదొక వైవిధ్యమైన చిత్రం. నా పాత్ర కొత్త పంథాలో ఉంటుంది. చక్కటి అభినయానికి ప్రాధాన్యం ఉన్న పాత్ర దొరకడం ఆనందంగా ఉంది' అని చెప్పింది. ఈ చిత్రానికి కెమెరా: సతీష్ ముత్యాల, సంగీతం: అనూప్ రూబెన్స్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: అశోక్‌తేజ.



# ఈ నట్స్‌తో గుండె ఆరోగ్యం మెరగు పడుతుంది..!



గుండె జబ్బులు నుంచి ఉపశమనం పొందాలంటే హెల్తీ లైఫ్ స్టైల్ ఫాలో అవ్వాలి.ముఖ్యంగా పోషక విలువలు ఎక్కువగా ఉన్న నట్స్ నీ డైట్ లో చేర్చుకోండి.

**బాదం:** బాదం పోషకాల గని. విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్స్ అధికంగా ఉంటాయి.వీటిని రాత్రిపూట నానబెట్టి, ఉదయం తింటే చాలా మంచిది.

**వాల్ నట్స్:** వాల్ నట్స్ లో యాంటీఆక్సిడెంట్స్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ సమృద్ధిగా ఉంటాయి.వీటిని రాత్రిపూట నానబెట్టి, ఉదయం తినాలి.

**జీడిపప్పు:** జీడిపప్పు మంచి పోషక విలువలున్న నట్.డైట్ లో వీటిని చేర్చుకుంటే గుండె ఆరోగ్యం పదిలంగా ఉంటుంది.

**పీనట్:** వివిధ రకాల విటమిన్స్, ఖనిజాలకు పీనట్స్ లో ఉంటాయి.ఇందులో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

**పిస్తా:** పిస్తాపప్పుల్లో యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి.గుండె ఆరోగ్యంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి.

# చర్మం అందంగా మార్చుకోండిలా..!

వయస్సు పెరిగేకొద్దీ చర్మం వదులుగా మారుతుంది. దీంతో ముడతల సమస్య వస్తుంది. ముడతలు అందాన్ని దాచిపెడతాయి. ముడతలను తొలగించుకొని చర్మాన్ని బిగుతుగా మార్చుకోవాలంటే ఈ టిప్స్ ఫాలో అయితే చాలు.

**తేనె:** తేనె చర్మాన్ని డీటాక్సిఫై చేస్తుంది. తేనె చర్మం యొక్క ఎలాస్టిసిటీని పెంచడంలో సహాయపడుతుంది. ముడతలు ఉన్న ప్రాంతంలో తేనె రాసుకొని 15 నిమిషాల తర్వాత వాష్ చేయడంతో స్కిన్ బిగుతుగా మారుతుంది.

**కీరా:** కీరాలో ఉన్న గుణాలు ఎలాస్టిన్, హైలురోనిక్ యాసిడ్ ను సమర్థవంతంగా నిర్వహిస్తాయి. కీరా రాసుకోవడంతో చర్మం తేమగా మారుతుంది. నిత్యం హైడ్రేట్ గా ఉండవచ్చు. కీరా రాసుకోవడంతో ముడతలు తగ్గుతాయి.

**కాఫీ:** కాఫీలో ఉండే కెఫిన్ ఆక్సిడేటివ్ స్ట్రెస్ ను తగ్గించడంలో సహాయపడుతుంది. దీంతో చర్మంపై ముడతలు పడవు. కెఫిన్ యూవీ కిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తుంది. కాఫీ పొడిలో రోజ్ వాటర్ కలిపి ముఖానికి రాసుకోవడంతో ముడతలు రావు.



**కలబంద:** కలబంద గుజ్జు చర్మాన్ని అందంగా మార్చడంలో సహాయపడుతుంది. కలబంద గుజ్జు రాసుకోవడంతో చర్మం బిగుతుగా మారుతుంది. కలబంద కొల్లాజెన్, హైలురోనిక్ యాసిడ్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది.

**అరటి ప్యాక్:** అరటిపండ్లలో పొటాషియం, విటమిన్లు, సహజ నూనె అధికంగా ఉంటాయి. ఇవి చర్మంపై ముడతలను తగ్గిస్తాయి. అరటిపండు పేస్ట్ ను ముఖానికి అప్లై చేయాలి. 20 నిమిషాల తర్వాత వాష్ చేసుకోవాలి. క్రమం తప్పకుండా ఇలా చేయడంతో ముడతలు రావు.